# <u>సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు</u>

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను **ది.09-08-2017 బుధవారం ఉదయం గం.10.30 ని.లకు** విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ i/c.,
విజయవాడ, తేది: 01-08-2017. విజయవాడ నగరపాలక సంస్థ.

## <u>ఎజెండా</u>

1/77 - ది.16-05-2017న మంగళవారమునాడు జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములను ధృవపర్చుట గురించి.

2/78 - విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని 122వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లు మరియు కో-ఆప్షన్ మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు.

3/79 - యం.పి.యు.పి.యస్.పి. స్కూల్, నైనవరం, విజయవాడ రూరల్ మండలం నందు సెకండరీ గ్రేడ్ టీచరుగా పనిచేయుచున్న శ్రీ యం. వెంకటేశ్వరరావు గారు వారి నాన్నగారైన శ్రీ మారుతి సాంబశివశర్మ, హృదయ సంబంధిత వ్యాధితో బాధపడుచున్నారు. వారి ఆరోగ్య రీత్యా ఆయన తప్పనిసరిగా విజయవాడలో ఉండవలసి ఉన్నందున విజయవాడ నగరపాలక సంస్థ నందు ఏదైనా పాఠశాల యందు బదిలీ కోరుచున్నారు. కావున శ్రీ యం.వెంకటేశ్వరరావు, యస్.జి.టి గా ఆయన సర్వీసు విజయవాడ నగరపాలక సంస్థకు బదిలీ అగుటకు సంబంధించి No Objection Certificate కోరియున్నారు. కావున సదరు విషయమై అర్జీదారునకు విజయవాడ నగరపాలక సంస్థ నుండి నిరభ్యంతర సర్టిఫికెట్టు జారీచేయు విషయముపై నిర్ణయం తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది. (Rc.K2-145715/16)
(కౌన్సిల్ వారి తీర్మానము నెం.560, తేది: 21-02-2017 నందు మరియు కౌన్సిల్ వారి తీర్మానము నెం.7, తేది: 16-05-2017 లందు వాయిదా వేయడమైనది)

4/80 - యం.పి.యు.పి.యస్.పి. స్కూల్, నైనవరం, విజయవాడ రూరల్ మండలం నందు సెకండరీ గ్రేడ్ టీచరుగా పనిచేయుచున్న శ్రీమతి ఆర్.అరుణ కుమారి వారి భర్తగారైన శ్రీ యం.శ్రీనివాస్, ట్రావెల్ టికెట్ ఇన్స్పెక్టర్ గా సౌత్ సెంట్రల్ రైల్వే విజయవాడ నందు పనిచేయుచున్నారు. ఆమె పిల్లల అవసరాల రీత్యా మరియు భర్త ఆరోగ్య రీత్యా వారిపై ఆమెకు బాధ్యత ఉన్నందున విజయవాడ నగరపాలక సంస్థ నందు ఏదైనా పాఠశాల యందు బదిలీ కోరుచున్నారు. కావున శ్రీమతి ఆర్.అరుణ కుమారి, యస్.జి.టి గా ఆమె సర్వీసు విజయవాడ నగరపాలక సంస్థకు బదిలీ అగుటకు సంబంధించి No Objection Certificate కోరియున్నారు. కావున సదరు విషయమై అర్జీదారునకు విజయవాడ నగరపాలక సంస్థ నుండి నిరభ్యంతర సర్టిఫికెట్ జారీచేయు విషయముపై నిర్ణయం తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.K2-147701/16)
(కౌన్సిల్ వారి తీర్మానము నెం.562, తేది: 21-02-2017 నందు మరియు కౌన్సిల్ వారి తీర్మానము నెం.8, తేది: 16-05-2017 లందు వాయిదా వేయడమైనది)

5/81 - యం.పి.యు.పి. స్కూల్, గుడివాడ మండలం, వలవర్తిపాడు గ్రామం, కృష్ణా జిల్లా నందు యస్.జి.టి.గా పనిచేయుచున్న శ్రీమతి పి. జ్యోతి మరియు రాజీవ్ గాంధీ నగరపాలక సంస్థ ఎలిమెంటరీ స్కూల్, రాజీవ్ నగర్, విజయవాడ నందు యస్.జి.టి. గా పనిచేయుచున్న శ్రీమతి కె.సునీత వీరిద్దరూ మ్యూచువల్ ట్రాన్స్‌ఫర్ అండర్ స్పౌస్ కేస్ కొరకు దరఖాస్తు చేసుకొనియున్నారు. స్పౌస్ కేస్‌పై బదిలీ అగుటకు సంబంధించి No Objection Certificate కోరియున్నారు. కావున సదరు విషయమై అర్జీదారులకు విజయవాడ నగరపాలక సంస్థ నుండి నిరభ్యంతర సర్టిఫికెట్ జారీచేయు విషయముపై నిర్ణయం తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.K2-157346/16)
(కౌన్సిల్ వారి తీర్మానము నెం.564, తేది: 21-02-2017 నందు మరియు కౌన్సిల్ వారి తీర్మానము నెం.9, తేది: 16-05-2017 లందు వాయిదా వేయడమైనది)

6/82- యం.పి.యు.పి.యస్. స్కూల్, కడవకొల్లు, ఉయ్యూరు మండలం, కృష్ణా జిల్లా నందు సెకండరీ గ్రేడ్ టీచరుగా పనిచేయుచున్న శ్రీమతి బి.సువర్చల వారి భర్త గారైన శ్రీ బి.రాజేష్, యస్.జి.టి, జి.యస్.ఆర్.యం.సి. ఎలిమెంటరీ స్కూల్, విజయవాడ నందు 2010 నుండి పనిచేయుచున్నారు. ఇరువురూ వేరు వేరు చోట్ల పనిచేయుచున్నందువలన వారియొక్క పిల్లల యొక్క బాధ్యత ఉన్నందువలన శ్రీమతి బి.సువర్చల, యస్.జి.టి. గా తన సర్వీసు విజయవాడ నగరపాలక సంస్థకు బదిలీ అగుటకు సంబంధించి No Objection Certificate కోరియున్నారు. కావున సదరు విషయమై అర్జీదారునకు విజయవాడ నగరపాలక సంస్థ నుండి నిరభ్యంతర సర్టిఫికెట్ జారీచేయు విషయముపై నిర్ణయం తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.K2-100565/17)
(కౌన్సిల్ వారి తీర్మానము నెం.565, తేది: 21-02-2017 నందు మరియు కౌన్సిల్ వారి తీర్మానము నెం.10, తేది: 16-05-2017 లందువాయిదా వేయడమైనది)

7/83- యం.పి.యు.పి. స్కూల్, కె.యన్. కానూరు (ఉర్దూ) పెనమలూరు మండలం, కృష్ణా జిల్లా నందు సెకండరీ గ్రేడ్ టీచరుగా పనిచేయుచున్న శ్రీమతి యం.డి. షమీమ్ వారి భర్తగారైన యస్.కె.జాన్‌బాబు, యస్.ఎ.పి.యస్.గా జడ్.పి.హెచ్. స్కూల్ నున్న, విజయవాడ రూరల్ మండలం నందు 2012 నుండి పనిచేయుచున్నారు మరియు వారియొక్క తల్లిదండ్రుల అనారోగ్య కారణము వలన భాదపడుచున్నారు. కావున వారిపై ఆమెకు బాధ్యత ఉన్నందువలన శ్రీమతి యం.డి.షమీమ్, యస్.జి.టి. గా ఆమె సర్వీసు విజయవాడ నగరపాలక సంస్థకు బదిలీ అగుటకు సంబంధించి No Objection Certificate కోరియున్నారు. కావున, సదరు విషయమై అర్జీదారునకు విజయవాడ నగరపాలక సంస్థ నుండి నిరభ్యంతర సర్టిఫికెట్ జారీచేయు విషయముపై నిర్ణయం తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.K2-100699/17)
(కౌన్సిల్ వారి తీర్మానము నెం.566, తేది: 21-02-2017 నందు మరియు కౌన్సిల్ వారి తీర్మానము నెం.11, తేది: 16-05-2017 లందు వాయిదా వేయడమైనది)

8/84 - అన్నపూర్ణాదేవి మున్సిపల్ కార్పోరేషన్ ప్రైమరీ స్కూల్, ఏలూరు నందు సెకండరీ గ్రేడ్ టీచరుగా పనిచేయుచున్న శ్రీమతి యు.సాత్వికదేవి వారి భర్తగారైన వి.వి.ఎల్. సీతారామ్ గారికి హృదయమునకు సంబంధించిన వ్యాధి వచ్చియున్నది. కావున ఆమె తరచూ వారి భర్త గారి వైద్య నిమిత్తము డాక్టర్ల పర్యవేక్షణలో ఉండవలసియున్నది. ఆమె సర్వీసు విజయవాడ నగరపాలక సంస్థకు బదిలీ అగుటకు సంబంధించి No Objection Certificate

కోరియున్నారు. కావున సదరు విషయమై అర్జీదారునకు విజయవాడ నగరపాలక సంస్థ నుండి నిరభ్యంతర సర్టిఫికెట్ జారీచేయు విషయముపై నిర్ణయం తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.K2-145970/16)

(కౌన్సిల్ వారి తీర్మానము నెం.567, తేది: 21-02-2017 నందు మరియు కౌన్సిల్ వారి తీర్మానము నెం.12, తేది: 16-05-2017 లందు వాయిదా వేయడమైనది)

9/85- విజయవాడ నగరపాలక సంస్థ పబ్లిక్ హెల్త్ సెక్షన్ నందు ప్రస్తుతం 65 మంది కాంట్రాక్టు డ్రైవర్లు యొక్క కాంట్రాక్టు కాలపరిమితి ది.31-5-2017తో ముగియుచున్నందున CMOH గారు వీరి యొక్క సేవలను మరియొక 6 నెలలపాటు వినియోగించుకొనుటకు గాను వారి యు.ఓ.నోటు నెం.Rc.F13-115412/2017, తేది: 19-4-2017 ద్వారా కోరినారు. సదరు CMOH గారి యు.ఓ.నోటు ప్రకారంగా 65 మంది కాంట్రాక్టు డ్రైవర్ల రోజు వారీ సేవలను కాంట్రాక్టు పద్ధతిపై మరియొక 6 నెలల పాటు అనగా ది.1-8-2017 నుండి ది.31-1-2018 వరకు వినియోగించుటకు అంచనాలు రూ.72.05 లక్షలకు తయారు చేయటమైనది.

కావున, పైన పేర్కొనబడిన విధముగా 65 మంది కాంట్రాక్టు డ్రైవర్ల సేవలను రోజు వారీ కాంట్రాక్టు పద్ధతిపై 6 నెలల పాటు వినియోగించుటకు తయారు చేయబడిన అంచనాలు రూ.72.05 లక్షలు పరిపాలనా ఆమోదం కొరకు కౌన్సిల్ వారి ముందుంచబడిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F13-115412/2017)

10/86- విజయవాడ నగరపాలక సంస్థ మంచి నీటి సరఫరా ప్రధాన కేంద్రం హెడ్ వాటర్ వర్క్సుకు VJA005 సర్వీస్ నెంబరు ద్వారా విద్యుత్ సరఫరా జరుగుచున్నది. హెడ్ వాటర్ వర్క్సుకు ప్రస్తుత సామర్థ్యం 2000 KVA డిమాండ్ ద్వారా నిరంతరాయముగా విద్యుత్ సరఫరా జరుగుచున్నది. రెగ్యులేషన్ నెం.6, 2004 సంవత్సరం హానరబుల్ ఎ.పి.ఇ.ఆర్.సి. ద్వారా అదనపు విద్యుత్ వాడకం సంబంధించిన 2017-18 సంవత్సరమునకు ధరావత్తుగా రూ.98,56,900/-లను విద్యుత్ శాఖ వారు చెల్లించవలసినదిగా లెటరు ద్వారా తెలియపరచినారు. విద్యుత్ శాఖ వారు పంపిన లెటరు జతపరచడమైనది.

సదరు లెటరు ననుసరించి 2017-18 సంవత్సరమునకు ఏప్రిల్-2016 నుండి మార్చి 2017 వరకు నెలసరి విద్యుత్ వాడకం సరాసరి రూ.90,87,422.14 గా నమోదు కాబడి ఉన్నది. రెండు నెలలకి సరాసరి విద్యుత్ వాడకం రూ.1,81,74,844.28 గా నమోదు కాబడినది. సదరు నగరపాలక సంస్థ వారు చెల్లించిన డిపాజిట్ రూ.83,18,036/-లు. కావున సదరు రెండు నెలల తలసరి విద్యుత్ వాడకం నుండి నగరపాలక సంస్థ వారు చెల్లించిన డిపాజిట్ మొత్తం మినహాయించగా మిగిలిన రూ.98,56,900 (అక్షరాలా తొంభై ఎనిమిది లక్షల యాభై ఆరు వేల తొమ్మిది వందల రూపాయలు) విద్యుత్ సంస్థ వారికి ధరావత్తుగా చెల్లించవలసి యున్నది. కావున కౌన్సిల్ వారి పరిపాలన ఆమోదము కొరకు మరియు ఈ ఖర్చును 2017-18 మునిసిపల్ రెవెన్యూ బడ్జెట్‌లో వాటరు సప్లయి నిర్వహణ కొరకు కేటాయించిన కార్పోరేషన్ నిధుల నుండి చేపట్టుటకు మరియు పరిపాలన మంజూరు కొరకు కౌన్సిల్ వారికి ఆమోదం కొరకు ఆఫీసు సూచన ఉంచడమైనది.

(Rc.E6-125661/2017)

11/87- విజయవాడ నగరపాలక సంస్థ నందు 21వ డివిజనులో గవర్నరుపేట పరిధిలో గల NTR మునిసిపల్ కార్పొరేషన్ షాపింగ్ కాంప్లెక్స్ నందు పై అంతస్తులు నిర్మించుటకు కౌన్సిల్ వారి తీర్మానములు.

1) C.R.No.4/172, తేది: 25-4-2013.

2) C.R.No.11/117, తేది: 5-8-2013.

అనుసరించి ప్రస్తుతము ఉన్న సెల్లార్ + లోయర్ గ్రౌండు ఫ్లోరు + అప్పర్ గ్రౌండ్ ఫ్లోరులకు అదనముగా మొదటి ఫ్లోరు మరియు రెండవ ఫ్లోరుల యొక్క నిర్మాణపు పనులు రూ.997.00 లక్షలు అంచనాతో పనులు చేపట్టినారు. సదరు పనులు ముగింపు దశకు చేరుకున్నవి.

ప్రస్తుతము నిర్మించుచున్న మొదటి అంతస్తు మరియు రెండవ అంతస్తులకు విద్యుద్దీకరణ పనులు చేపట్టవలసి ఉన్నది. కావున విద్యుత్ పనులకు అంచనాలు తయారు చేయబడినవి. ఈ యొక్క అంచనా మొత్తము రూ.95.05 లక్షలు వచ్చినది. మంజూరు చేయబడిన రూ.997.00 లక్షలు అంచనా నందు విద్యుద్దీకరణ పనులకుగాను 5% ప్రొవిజను రూ.37.08 లక్షలు మాత్రమే కేటాయింపు యున్నది. కానీ కేటాయించబడిన మొత్తము కంటే ఇంకనూ అదనముగా రూ.57.97 లక్షలు కావలసి యున్నది. ఈ మొత్తమునకు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ బడ్జెట్ (410-20-11) 2017-18 నుండి రూ.50.00 లక్షలు కేటాయింపు ఉన్నది. ఇంకనూ కావలసిన రూ.7.97 లక్షలకుగాను రిజర్వ్ బడ్జెట్ నందు పొందుపరచవలసి యున్నది.

రూపొందించబడిన విద్యుద్దీకరణ అంచనా నందు కామన్ ఏరియాకు సంబంధించిన లైట్లు, వైరింగ్, షాపులు మరియు హాల్స్ యొక్క సర్వీసు మీటర్లను బిగించుటకు అవసరమైన బస్సు బార్ టైపు ప్యానల్ బోర్డ్స్, కేబుల్స్ మరియు నిర్మాణము పూర్తి కావచ్చిన రెండు అంతస్తులకు అవసరమయ్యే పవర్ సప్లై నిమిత్తము ఎలక్ట్రికల్ ట్రాన్స్‌ఫార్మర్ మరియు బిగింపునకు APSPDCL వారికి చెల్లించవలసిన రుసుముకు ప్రొవిజనును అంచనా నందు పొందుపరచబడినది.

ఇంటర్నల్ వైరింగ్ మరియు సర్వీస్ కనెక్షన్‌కు సంబంధించిన APSPDCL వారికి చెల్లించవలసిన సర్వీసు మీటర్ల ఛార్జీలు పాటదారులు వారి వారి వ్యాపార స్వభావమును బట్టి గదులలో లోపలి భాగము నందలి వైరింగ్ చేయించుకొని సర్వీసు మీటర్ల ఛార్జీలు APSPDCL వారికి చెల్లింపు చేసుకొనవలెను. ప్రతి షాపుకు మరియు హాలుకు నగరపాలక సంస్థ తరపున పవర్ సప్లై మెయిన్స్ మాత్రమే బిగించి ఇవ్వబడును.

కావున, మునిసిపల్ కార్పొరేషన్ షాపింగ్ కాంప్లెక్సు నందు నిర్మిస్తున్న మొదటి అంతస్తు మరియు రెండవ అంతస్తులకు విద్యుద్దీకరణ పనులకుగాను రూపొందించిన అంచనా విలువ మొత్తము రూ.95.05 లక్షలకు కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ముందుంచడమైనది.

(Rc.E3-112867/2017)

12/88- విజయవాడ నగరపాలక సంస్థ సరిహద్దులు (ఎక్స్‌టెన్షన్) పెంచుటలో భాగముగా గతములో కౌన్సిల్ వారి తీర్మానముల ననుసరించి 45 గ్రామములతోపాటుగా విజయవాడ రూరల్ మండలములోని కొత్తూరు తాడేపల్లి గ్రామ పంచాయితీ మరియు పైడూరుపాడు గ్రామ పంచాయితీలను గ్రేటర్ విజయవాడ నందు కలపవలసినదిగా గౌరవనీయులైన శ్రీ దేవినేని ఉమా మహేశ్వర రావు, మినిష్టర్ ఫర్ వాటర్ రిసోర్సెస్ గారు కోరియున్నారు.

అయితే విజయవాడ రూరల్ మండలములోని కొత్తూరు తాడేపల్లి మరియు పైడూరుపాడు గ్రామ పంచాయితీలు తమ తీర్మానములలో ప్రస్తుత పంచాయితీల కాలపరిమితి ముగిసిన పిదప విజయవాడ నగరపాలక సంస్థలో విలీనం చేయుటకు ఆమోదించుటకు తీర్మానించియున్నారు.

కావున, 45 గ్రామ పంచాయితీలతోపాటుగా విజయవాడ రూరల్ మండలములోని కొత్తూరు తాడేపల్లి మరియు పైడూరుపాడు గ్రామ పంచాయితీలను విలీనంచేసి మహా విజయవాడ నగరపాలక సంస్థగా మార్పు చేయుటకుగాను ప్రతిపాదనను ప్రభుత్వం వారికి పంపుటకు కౌన్సిల్ వారి నిర్ణయం కొరకు ఉంచడమైనది.
(Rc.G2-13856/81)

13/89- విజయవాడ నగరములో పంజా సెంటరు నుండి కాళేశ్వర రావు మార్కెట్టులోని బి.ఎస్.ఎన్.ఎల్., కార్యాలయము వరకు గల 40'-0" రోడ్డును 60'-0" గా వెడల్పు చేయుటకు అవసరమైన ఇళ్ళ నిర్మాణాలు తొలగించుటకు ఎస్టిమేషన్ వేయుటకు ప్రతిపాదిత ఇంజనీరింగ్ శాఖకు పంపగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఆర్. & బి. డివిజన్, విజయవాడ గారు వారి లెటరు నెం.Structures / Valuetions / ATO1/2016, dated: 12-04-2017 గల లెటరు ద్వారా ఈ క్రింద తెలిపిన వారి నిర్మాణము తొలగించుటకు వారి నిర్మాణాల విలువను మధింపుచేసి పంపివున్నారు.

| వ. నెం. | భవన యజమాని పేరు | డోర్ నెం. | ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారు నిర్ణయించిన స్ట్రక్చరల్ కాంపెన్సేషన్ (రూపాయలు) | రిమార్కులు |
|---|---|---|---|---|
| *1* | *2* | *3* | *4* | *5* |
| 1 | శ్రీ కొండుశెట్టి కృష్ణ,<br>తండ్రి: అంజయ్య | 12-15-53/1 | 2,36,946/- | |
| 2 | శ్రీమతి ఎం. సత్యవతి,<br>భర్త: ఉమామహేశ్వర రావు | 12-15-51 | 75,176/- | |
| 3 | శ్రీ ఎం. ఉమామహేశ్వర రావు,<br>తండ్రి: అప్పారావు | 12-15-49 | 7,00,538/- | |
| 4 | రామా అపార్ట్మెంటు | 12-7-47 | 17,94,570/- | |
| 5 | శ్రీ అహ్మద్ బాషా (మసీదు) | నెహ్రూ రోడ్డు | 10,01,398/- | |
| 6 | శ్రీ హర్షద్ అహ్మద్,<br>తండ్రి: అహ్మద్ | 12-15-4ఎ | 9,11,833/- | |
| 7 | శ్రీ ఎం.వి. రమణ,<br>తండ్రి: అప్పారావు | 12-15-51 | 1,03,657/- | |
| 8 | శ్రీమతి మలయక భాను,<br>భర్త: ఎం.డి.మీరన్ | 12-15-37 | 14,05,828/- | |
| 9 | శ్రీ ఎస్.హెచ్. నూర్ మొహమ్మద్ షరీఫ్, తండ్రి: షాహెబ్ షరీఫ్ | 12-7-48 | 13,31,781/- | |
| 10 | శ్రీ అబ్దుల్ కరిమయ,<br>తండ్రి: సాహెబ్ షరీఫ్ | 12-15-31 | 1,85,524/- | |
| 11 | శ్రీమతి కరీమున్నీసా బేగం,<br>తండ్రి: ఖాన్ అజ్మల్ ఖాన్ | 12-15-27 | 2,11,919/- | |
| 12 | శ్రీ ఎం.డి. ఉస్మాన్,<br>తండ్రి: షేక్ ఫరీద్ | 12-17-27 | 12,03,750/- | |
| 13 | శ్రీ జీయర్ రెహమాన్,<br>తండ్రి: రెహమాన్ | 12-3-29 | 5,81,370/- | |
| 14 | ఆర్.సి.యం. చర్చి | నెహ్రూ రోడ్డు | 25,53,954/- | |
| 15 | శ్రీ కైలాష్ కుమార్ & బ్రదర్స్,<br>తండ్రి: అచ్చుయతంద్ | 12-10-41 | 13,77,780/- | |

| 1 | 2 | 3 | 4 | 5 |
|---|---|---|---|---|
| 16 | శ్రీ ఉస్మాన్,<br>తండ్రి: బడా జర్మి | 12-12-54 & 55 | 13,28,965/- | |
| 17 | శ్రీ షేక్ రహీం షరీఫ్,<br>తండ్రి: సాహెబ్ | 12-15-22 | 5,57.320/- | |
| 18 | శ్రీ ఎ.త్రినాధ్ రావు,<br>తండ్రి: పోతురాజు | 12-15-15 | 11,55,964/- | |
| 19 | శ్రీ సుదర్శన ఫ్రామా,<br>తండ్రి: శ్రీ కృష్ణా ఫ్రామా | 12-15-15 | 3,30,856/- | |
| 20 | శ్రీ షేక్ యాకోబ్ మియా,<br>తండ్రి: సాహెబ్ షరీఫ్ | 12-15-22 | 10,51,838/- | |
| 21 | శ్రీ సి.హెచ్. సాయిరాం,<br>తండ్రి: ప్రసాద్ | 12-15-14 | 2,67,154/- | |
| 22 | శ్రీమతి ఎం.డి. మున్నీసా బేగం,<br>భర్త: సలీం | 12-15-15 | 4,49,912/- | |
| 23 | శ్రీ ముక్కా నాగ సతీష్,<br>తండ్రి: వెంకట రమణ | 12-15-47 | 4,83,131/- | |
| 24 | విజయవాడ సోషల్ క్లబ్<br>(రిజిష్టర్డ్ నెం.1/1903) | 12-15-39 | 10,21,572/- | |
| మొత్తము రూపాయలు : | | | 2,03,22,736/- | |

పైన తెలిపిన భవన యజమానులకు పంజా సెంటరు నుండి కాళేశ్వర రావు మార్కెట్టులోని బి.ఎస్.ఎన్.ఎల్., కార్యాలయము వరకు గల 40'-0" రోడ్డును 60'-0" గా వెడల్పు చేయుటకు భవన నష్ట పరిహారము ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఆర్ & బి డివిజన్, విజయవాడ గారు వారి ద్వారా ఎస్టిమేషన్ వేసిన విధంగా భవన యజమానులకు రూ.2,03,22,736/-లు నష్ట పరిహారం చెల్లించుటకు కౌన్సిల్ వారిని కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి1-116036/2017)

**<u>శ్రీ చందన సురేష్, 24వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

14/90- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న మునిసిపల్ స్కూల్సులోని మరుగుదొడ్లు చాలా అధ్వాన్నంగా ఉన్నవి. ఆయా స్కూల్స్‌లో చదువుకునే బాలికలు చాలా బాధ పడుతున్నారు. ఇదివరకు స్కూల్స్‌లోని మరుగుదొడ్లు రిపేర్లు మరియు శుభ్రపరచడానికి ఒక కాంట్రాక్టరుకు ఇచ్చి మెయిన్‌టెనెన్స్ చేసేవారు. ఇప్పుడు ఆ పద్ధతిని ఆపి వేసినారు. కావున, ఇదివరకు పద్ధతిలో ఒక కాంట్రాక్టరుకు ఇచ్చి స్కూల్స్‌లోని మరుగుదొడ్లని రిపేరు మరియు శుభ్రపరచి విద్యార్థుల చదువుకు ఆటంకం లేకుండా చూడవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి గుర్రం కనకదుర్గ, 30వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

15/91- నగరంలోని 59 డివిజన్లలో మెయిన్ రోడ్లలో "Street Vendors" ఎక్కువగా రోడ్ల ప్రక్కల చాలామంది వ్యాపారం చేయుచున్నారు. వారందరికీ కూడా గతంలో కార్పోరేషన్ వారు కౌన్సిల్ నందు వివరించిన విధంగా ఎక్కడైతే స్థలం కేటాయించారో అక్కడ వారు వ్యాపారం చేసుకునే విధంగా కార్పోరేషన్ అధికారులను చర్య తీసుకోవలసినదిగా కోరుచున్నాను. అలాగే మెయిన్ రోడ్ల ప్రక్కన స్కూటర్ పార్కింగ్‌లు, కారు పార్కింగ్‌లు కూడా తీసివేయాలని ప్రతిపాదించుచున్నాను. ఈ చర్యల వలన ప్రజలకు జరిగే యాక్సిడెంట్స్‌ను మనం కొంతవరకు నివారించగలము మరియు పరిశుభ్రంగా ఉంచగలము. కావున, త్వరితగతిన చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ చందన సురేష్, 24వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

16/92- 24వ డివిజన్‌లోని స్వర్గపురి నందు గల కట్టెల షెడ్డు రేకులు విరిగిపోయి వర్షానికి దహన కార్యక్రమము సరిగ్గా జరగడం లేదు. కావున, కట్టెల షెడ్డు రిపేరు చేయవలసినదిగా కోరడమైనది. మరియు ఎలక్ట్రికల్ క్రిమిటోరియం బిల్డింగ్‌పైన వర్షానికి నీళ్ళు నిలచిపోయి లోపలికి నీరు వస్తున్నది. దానివలన షార్ట్ సర్క్యూట్ జరిగే అవకాశం వున్నందున, బిల్డింగ్‌నకు రిపేరు చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి చోడిశెట్టి సుజాత, 17వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

17/93- 17వ డివిజన్‌లో వున్నటువంటి కమ్యూనిటీ హాలు క్రింద భాగములో పంపింగ్ స్టేషన్ పెట్టినారు. మొదటి అంతస్తు అంగన్‌వాడీ స్కూలుకు అద్దెకు యిచ్చారు. మా డివిజన్‌లో S.C., S.T. లు నివసించే ప్రాంతములో కమ్యూనిటీ హాలు ఒక్కటే వున్నది. S.C., S.T., వారు చిన్నపాటి ఫంక్షన్స్ చేసుకోవాలన్నా, చిన్న చిన్న మీటింగ్స్ ఏర్పాటు చేసుకోవాలన్నా వీలులేకుండా అంగన్‌వాడీ స్కూలుకి అద్దెకి యిచ్చారు. ఈ అంగన్‌వాడీ స్కూలు ఖాళీ చేయించి, రిపేరు చేయించి S.C., S.T., ల వారు ఉపయోగించుకొనే విధంగా ఏర్పాటు చేయాలని స్థానిక కార్పోరేటర్‌గా ప్రతిపాదన చేస్తున్నాను. అంగన్‌వాడీ స్కూలుకి అద్దెకు యిచ్చారు గానీ, ఈ కమ్యూనిటీ హాలు మొత్తం బీటలు వారి, పునాదులు బయటకు వచ్చి ప్రమాదభరితంగా వున్నది. అందువలన చిన్న పిల్లలు వుండే ఈ అంగన్‌వాడీ స్కూలును వెంటనే ఖాళీ చేయించి రిపేర్లు చేయించి S.C., S.T., ల వారి కోరిక మేరకు కమ్యూనిటీ హాలును కమ్యూనిటీ హాలుగానే వుంచాలని వారికి వుపయోగపడే విధంగా వుండాలని స్థానిక కార్పోరేటర్‌గా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ జి.వి.నరసింహారావు, 23వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

18/94- కృష్ణలంక బస్టాండు ఇన్-గేటు నుండి వారధి వరకు నేషనల్ హైవే అభివృద్ధి పనులు జరుగుచున్నవి. నేషనల్ హైవే పనులలో భాగంగా Street Lights లేక చీకటిగా ఉంటున్నది. గత 2 సం.లుగా దీనివలన ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారు. కావున, తక్షణమే Street Lights వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

19/95- 23వ డివిజనులో బర్మా సీతారామయ్య ఎలిమెంటరీ స్కూల్ కలదు. ఆ స్కూలులో కేవలము 18 మంది విద్యార్థులు మాత్రమే కలరు. ఈ స్కూల్ చాలా శిధిలావస్థలో ఉండి, పెచ్చులు ఊడిపోయి మీద పడుతున్నవి. కావున, తక్షణమే ఈ స్కూలులో చదువుచున్న పిల్లలను VM రంగా స్కూలుకి తరలించి, స్కూలును పగులకొట్టి నూతన భవనమును నిర్మించుటకు ప్రతిపాదించటమైనది.

20/96- 23వ డివిజనులో శానిటేషన్ చాలా దారుణంగా ఉంది. దానికి కారణంగా సిబ్బంది కొరత, పరికరాల కొరత వుంది. దానిని వెంటనే పరిష్కరించుటకు సిబ్బందిని పెంచుతూ పరికరాలు సమకూర్చుటకు ప్రతిపాదించడమైనది.

**శ్రీ చందన సురేష్, 24వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

21/97- 24వ డివిజన్ నందు గల స్వర్గపురి నందు దహన కార్యక్రమము జరుగు షెడ్లు క్రింద బెడ్లు మరియు ఫ్లోరింగ్ బాగా పాడైపోయినందువలన దహన కార్యక్రమము జరుగు సమయంలో నిప్పులుపడి కాళ్ళు కాలడం జరుగుచున్నది. కావున, షెడ్లు క్రింద బెడ్లు మరియు ఫ్లోరింగ్ నిర్మించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ బుల్లా విజయ కుమార్, 50వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

22/98- 50వ డివిజన్ నందు నగరపాలక సంస్థ ద్వారా మంచి వ్యాయామ శాలను (Gym) నిర్మించాలని ప్రతిపాదన.

23/99- 50వ డివిజన్ ఖుద్దూస్ నగర్ సైడ్‌లో వున్న ఖాళీ స్థలము నందు భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం పెట్టుకొనుటకు 50వ డివిజన్ ప్రజల తరపున ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి షేక్ బీజాన్‌బి, 36వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

24/100- 36వ డివిజన్‌లో గల రహిమాన్ వీధికి, కట్టా వారి వీధికి 2016-17 మైనార్టీ కార్పోరేషన్ బడ్జెట్ నుండి సి.సి. రోడ్లు వేయించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ పల్లెం రవి కుమార్, 22వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

25/101- 22వ డివిజన్ పరిధిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి అస్తవ్యస్తంగా వున్నది. కావున, అండర్ గ్రౌండ్ డ్రైనేజి బాగుపరచి మరియు ప్యాచ్ వర్క్సు చేయించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

26/102- 22వ డివిజన్ నందు గల ఫీడర్ రోడ్డు వెంబడి మొక్కలు నాటే కార్యక్రమము చేపట్టి మరియు స్ట్రీట్ లైటింగ్ ఏర్పాటు చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

27/103- విజయవాడ నగర వ్యాపితంగా ప్రజలు వర్షా కాలం సందర్భముగా వచ్చు మలేరియా, టైఫాయిడ్ లాంటి విష జ్వరాలు, అంటు వ్యాధులకి గురిఅవుచూ హాస్పిటల్స్‌లో చికిత్స కొరకు వచ్చే వారి సంఖ్య రోజు రోజుకీ పెరుగుచున్నది. కావున, నగరంలో నగరపాలక సంస్థకు చెందిన అన్ని రకాల హాస్పిటల్స్ నందు నేడు సంక్రమించే సీజనల్ వ్యాధుల నివారణ కొరకు అవసరమైన మందులు, వైద్య సిబ్బందిని అంటుబాటులో ఉండునట్లు తగిన చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి అవుతు శ్రీశైలజ, 59వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

28/104- ప్రజాశక్తి నగర్ అమ్మవారి గుడి ప్రక్కన గల కమ్యూనిటీ హాలు లోపల స్లాబ్ పెచ్చులు ఊడిపడుచున్నవి. దానిలో డ్వాక్రా గ్రూపుల మీటింగ్‌లు జరుగుచున్నవి. కావున, కమ్యూనిటీ హాలుకు మరమ్మత్తులు చేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

29/105- కుందావారి కండ్రిక గ్రామము నందు విద్యానగర్, ఉద్యోగి నగర్ వారు ఓపెన్ స్పేస్‌గా చూపించిన స్థలములో ఒక పెద్ద రేకుల షెడ్డు కలదు. దానిలో మెరకచేసి చుట్టూ గోడలు నిర్మించి కళ్యాణ మండపం లేదా కమ్యూనిటీ హాలుగా వాడుకొనుటకు అవకాశము కల్పించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ మద్దా శివశంకర్, 16వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

30/106- 16వ డివిజన్ నందు గల మల్లెల తిరుపతమ్మ రైతు బజారులో మొత్తం 20 షాపులు ఉండగా వాటిలో రెండు లేక మూడు మాత్రమే వాడుకలో ఉన్నవి. షాపులు ఖాళీగా ఉండుట వలన నగరపాలక సంస్థకు రావలసిన ఆదాయం రావడం లేదు. మరియు ఆ ప్రదేశములో బడుగు బలహీన వర్గాల వారు అధికముగా ఉండుట వలన వారికి వివాహాలు మరియు శుభకార్యములు జరుపుకొనుటకు అనువుగా ఆ ప్రదేశములో కళ్యాణ మండపం

నిర్మించవలసినదిగాను, కళ్యాణ మండపం నిర్మించిన యెడల కార్పోరేషన్‌కు తగినంత ఆదాయం కూడా వస్తుంది. కావున, పైన తెలిపిన ప్రదేశములో కళ్యాణమండపమును నిర్మించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి బట్టిపాటి సంధ్యారాణి, 29వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

31/107- 29వ డివిజన్ నందు ఊర్మిళానగర్, కబేళా వెనుక భాగం, కనకదుర్గా రెడ్డి కాలని, తోట కనకమ్మ వారి వీధి మరియు కబేళా చుట్టు ప్రక్కల ఉన్నటువంటి ప్రాంతం ఎక్కువగా బడుగు, బలహీన వర్గాల వారు నివసించుచున్నందు వలన ప్లానుల కొరకు 14% శాతం కట్టవలసినదిగా కోరుచున్నారు. కానీ వారు 14% శాతం కట్టలేకపోవుచున్నారు. కావున 14% బెటర్‌మెంట్ ఛార్జీలను మినహాయించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, 48వ వార్డు మెంబరు మరియు వై.యస్.ఆర్.సి.పి. ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:**

32/108- నగర పరిధిలోని పి.హెచ్.సి. లకు సంబంధించిన సిబ్బంది ప్రోటోకాల్ పాటించే విధంగా మరియు గ్రౌండ్ వర్కు చేసే విధంగా చర్యలు తీసుకోగలరని ప్రతిపాదించుచున్నాను.

33/109- నగర పరిధిలో పలుచోట్ల స్వచ్ఛ భారత్ క్రింద కట్టే individual toilets కి సంబంధించి విడతల వారీగా వచ్చే పేమెంట్ విడుదల ఆగిపోయింది. కట్టుకోవాలి అనుకునే వారు location tag చేసినా Amount విడుదల అవ్వడం లేదు. దీన్నిపై సరియైన విధానం అవలంభించాలని ప్రతిపాదించుచున్నాను.

34/110- విజయవాడ నగర పరిధిలో 59 డివిజన్లలో ప్రతి నెలా ఒకటవ తారీఖు నుంచి యిచ్చే పింఛన్లు ట్యాబ్‌ల ద్వారా, బి.సి.లు మిషన్ల ద్వారా యిస్తున్నారు. అయితే సర్వర్లు అందక మరియు ట్యాబ్ వెర్షన్‌లు మారుతుండడం వలన టెక్నికల్ ప్రాబ్లమ్స్ వస్తున్నాయి. ప్రజలు యిబ్బందులు పడుతున్నారు. కనుక ప్రాబ్లమ్స్‌ని సరిచేసి యిబ్బంది లేకుండా ప్రజలకు పింఛన్లు అందజేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

సెక్రటరీ i/c.,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
అందరు వార్డు మెంబర్లకు, కో-ఆప్షన్ సభ్యులకు మరియు
ఎక్స్-అఫిషియో మెంబర్లకు,
మేయరు గారికి,
డిప్యూటీ మేయరు గారికి,

నకలు:- అందరు సూపరింటెండెంటులకు,
,, అందరు శాఖాధిపతులకు,
,, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ గారికి,
,, అదనపు కమీషనర్ (ప్రాజెక్ట్స్) గారికి,
,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, కమీషనర్ గారి టేబుల్‌నకు,
,, నోటీసు బోర్డునకు.

## విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88(జె) ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు

***

### శ్రీ ముప్పా వెంకటేశ్వరరావు, 42వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:

35/111- 42వ డివిజనులోని ఏలూరు కాలువ ఒడ్డున ఉండే వారి వలన అపరిశుభ్రంగా ఉండుటయే కాక యాక్సిడెంట్స్ జరుగుచున్నవి. కావున, వీరికి ఇళ్ళు కేటాయించి అక్కడ నుండి తొలగించవలసినదిగా కోరుచున్నాను.

36/112- 42వ డివిజను (1) తుమ్మలపల్లి కళాక్షేత్రం, (2) BRTS రోడ్డు, (3) జి.ఎస్.రాజు రోడ్డు (4) సాంబమూర్తి రోడ్డు, (5) ఎన్.ఆర్.పి. రోడ్లు మొదలైనవి చాలా పెద్ద పెద్ద రోడ్లుగా ఉండుటవలన శానిటరీ సిబ్బంది వాటిని క్లీన్ చేయుట కష్టంగా ఉన్నది. మరియు కళాక్షేత్రంలో ప్రతి దినం ఏదో ఒక కార్యక్రమం జరుగుట వలన శానిటరీ సిబ్బందిని అక్కడికి తరలించటం వలన వార్డులో శానిటేషన్ చాలా ఇబ్బందిగా ఉన్నది. కావున 25 మందిని పెంచవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

37/113- 42వ డివిజనులో టిఫిన్ బండ్లు, రోడ్లపై హోటళ్ళు నడుపుట, కొబ్బరి బోండాల కొట్లు మొదలైనవి ఎక్కువై పోవుచున్నవి. దానివలన ట్రాఫిక్‌కి ఇబ్బంది కలుగుటయే కాక శానిటేషన్‌కు తీవ్ర ఇబ్బందులు వచ్చుచున్నవి. కొన్ని రోడ్లు చాలా అపరిశుభ్రంగా ఉంటున్నవి. కావున, టౌన్ ప్లానింగ్ వారు రోడ్లను ఆక్రమించి వ్యాపారం చేయు వారిని తొలగించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

38/114- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని రోడ్లపై విచ్చలవిడిగా ఆవులు సంచరించుచున్నవి. వీటివలన రోడ్లు కూడా అపరిశుభ్రముగా ఉంటున్నవి. కావున రోడ్లపై సంచరించే ఆవులను ఒక ప్రత్యేక ప్రదేశము నందు తోలవలసినదిగా అలాగే అవి పెంచే వారికి రోడ్లపై వదిలినందుకు ఫైన్ వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

### శ్రీమతి గుర్రం కనకదుర్గ, 30వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:

39/115- 30వ డివిజన్‌లో ప్రజలకు నీటి సమస్య ఎక్కువగా ఉంటున్నది. ఎందుకనగా 35వ డివిజన్‌లో వున్న వాటర్ ట్యాంక్ నుండి 31, 32 డివిజన్‌ల మీదుగా 30వ డివిజన్‌కు పైపు లైనుల ద్వారా నీటి సరఫరా చేస్తున్నారు. పూర్తిగా చివరిగా వున్న డివిజన్ కాబట్టి మా వరకు నీరు పూర్తి స్థాయిలో అందుట లేదు. కావున, నా యొక్క డివిజన్‌లో కూడా ఒక్క క్రొత్త వాటర్ ట్యాంక్‌ను కె.ఎల్.రావు పార్కు దగ్గర స్విమ్మింగ్ పూల్ వెనుక ప్రక్క వున్న స్థలం ట్యాంక్‌ను ఏర్పాటు చేయుటకు పర్మిషన్ ఇప్పించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

### శ్రీమతి టిప్పరమల్లి జమలపూర్ణమ్మ, 35వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:

40/116- 35వ డివిజన్‌లో కొండ ప్రాంతం ఎక్కువగా ఉన్నది. శానిటరీ వర్కర్లు తక్కువగా ఉన్నందున 35వ డివిజన్‌లో శానిటరీ వర్కర్లను తగు విధముగా పెంచవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ గండూరి మహేష్, 47వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

41/117- విజయవాడ రాజధాని అయిన క్రమంలో ట్రాఫిక్ విపరీతముగా పెరిగినది. అదే క్రమంగా ఆవుల సంఖ్య పెరిగినది. అవి రోడ్ల మీదకు వచ్చుట వలన ట్రాఫిక్‌కు అంతరాయము కల్గుచున్నది, అంతేకాక రోడ్ల మీద ప్రమాదాలకు గురి అవుతున్నాయి. మరియు పారిశుద్ధ్యం దెబ్బ తింటున్నది. కావున వాటిని సంరక్షించడానికి చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

42/118- విజయవాడలో హాకర్లు పెరిగిపోవుచున్నారు. అందుకని త్వరితగతిన హాకర్ల జోనులను ఏర్పాటు చేసి హాకర్లని అక్కడికి తరలించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

43/119- 47వ డివిజన్ నందు చిన్న వర్షం పడినా కూడా అంతా జలమయమగుచున్నది. కావున, దానికి శాశ్వత పరిష్కారమును చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ యేదుపాటి రామయ్య, 28వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

44/120- 28వ డివిజను హౌసింగ్ బోర్డు కాలనీ నందు గతంలో కళ్యాణమండపం నిర్మించినారు. ఈ ప్రాంతంలోని ప్రజలకు తక్కువ అద్దెతో చాలా ఉపయోగకరంగా వున్నది. గ్రౌండ్ ఫ్లోర్ వరకు మాత్రమే వసతి కలిగి వున్నది. కావున, మొదటి ఫ్లోర్ నిర్మాణానికి నిధులు సమకూర్చాలని కోరుతూ కళ్యాణమండపమునకు పేరు ప్రతిపాదించాలని మేయరుగారిని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

45/121- 28వ డివిజన్‌లోని కొన్ని రోడ్లకు కార్పోరేషన్ వారి అనుమతి లేకుండా వారి స్వంత ఇంటి పేర్లు, బోర్డులు పెట్టుకొనియున్నారు. కావున, కార్పోరేషన్‌లో రిజిస్ట్రేషన్ అయి వున్న రోడ్ల పేర్లు మాత్రమే అనుమతించి, మిగతా వారు అనుమతి లేకుండా పెట్టిన వీధి పేర్లు, బోర్డులను తీసివేయాలని ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి దేవినేని అపర్ణ, 2వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

46/122- 2వ డివిజన్ సి.టి.ఓ. కాలనీ వద్ద గల పంట కాలువ రోడ్డు, NAC కళ్యాణ మండపం వద్ద నుండి భారతీనగర్ మెయిన్ రోడ్డు వరకు వుంది. ఈ రోడ్డుకు దివంగత నాయకులు శ్రీ దేవినేని బాజీ ప్రసాదు గారి పేరు పెట్టుటకు ప్రతిపాదించుచున్నాను. ఇందుకు ఇక్కడ కాలనీల వారందరూ అంగీకారము తెలిపినారు.

**శ్రీమతి పాల ఝాన్సీలక్ష్మి, 18వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

47/123- రామలింగేశ్వర నగర్ నందు దళిత క్రైస్తవుల కొరకు కేటాయించినటువంటి 2 ఎకరాల భూమి 2006వ సంవత్సరములో కౌన్సిల్ ద్వారా ప్రతిపాదన నెం.94/845, 96/847, 97/848 మరియు 98/849 గల ప్రతిపాదనలను ఆమోదించడం జరిగినది. కావున, దళిత క్రైస్తవుల స్మశాన వాటికకు పైన తెలిపిన 2 ఎకరాల భూమిని కేటాయించాలని కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి పైడి తులసి, 58వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

48/124- 58వ డివిజన్ నందు రాజీవ్ నగర్, న్యూ రాజీవ్ నగర్‌లో గల ప్రాంతాలలో నేమ్ బోర్డులు లేక కొత్తగా వచ్చే ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కావున, దయవుంచి రాజీవ్ నగర్, న్యూ రాజీవ్ నగర్ నందు నేమ్ బోర్డులు (6) ఏర్పాటు చేయించవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీమతి అల్లు వెంకట జయలక్ష్మి, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

49/125- మన విజయవాడ నగర పరిధిలో పద్మావతి ఘాట్ దగ్గర గానీ లేదా శనీశ్వర ఆలయం దగ్గర గానీ మన జాతీయ జెండా గౌరవాన్ని ప్రతిబింబించేలాగ షుమారు 50 అడుగుల ఎత్తున భారీ జాతీయ జెండా ఏర్పాటు చేయుటకు ప్రతిపాదించుచున్నాను.

కార్పోరేటర్లు అందరూ విజ్ఞాన యాత్రలో సిమ్లాను దర్శించగా, అక్కడ ఈ విధమైన జాతీయ జెండాను ఏర్పాటు చేయడం వలన అక్కడకి వచ్చిన యాత్రికులకు ఎంతో ఆకర్షణీయంగా వున్నది. ఇదే విధంగా మన రాష్ట్ర రాజధాని అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఈ విధమైన జాతీయ జెండా ఏర్పాటు చేయుట వలన విజయవాడ నగరపాలక సంస్థకు ఎంతో గర్వకారణంగా వుంటుంది. కావున, ఈ ప్రతిపాదన అందరు కార్పోరేటర్లు ఆమోదించవలసినదిగా కోరుచున్నాను.

50/126- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో వున్న పాత రాజ రాజేశ్వరీపేట కంసాలి పేటలో తమ్మిన పోతురాజు నగరపాలక సంస్థ పాఠశాలలో మరుగుదొడ్లు చాలా అధ్వాన్నముగా వున్నవి. స్కూల్‌లో చదువుకొనే బాలికలు చాలా బాధపడుచున్నారు. కావున, 1st Floor లోని ఖాళీ స్థలము నందు 4 టాయిలెట్స్ నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

51/127- 49వ డివిజన్ పాత రాజ రాజేశ్వరీ పేట మరియు కంసాలి పేటలో సరిగ్గా మున్సిపల్ వాటర్ అందటం లేదు. ఇంజనీరింగ్ డిపార్టుమెంట్ వారు కొద్ది రోజుల క్రితం పరిశీలించి అయిదు చోట్ల ఇంటర్ కనెక్షన్స్ యిస్తే కానీ, పేద ప్రజలకి కనీసం త్రాగడానికి మంచి నీళ్ళు అందుతాయని అన్నారు. కావున, త్వరితగతిన చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ పిన్నంరాజు త్రిమూర్తి రాజు, 46వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

52/128- విజయవాడ నగరంలో భాగ్యనగర్ గ్యాస్ కంపెనీ వారు సిటీ మొత్తంలో CNG పైపు లైను వేయు నిమిత్తం విజయవాడ అన్ని వీధులలో రోడ్లు త్రవ్వడం జరుగుతుంది. రోడ్లు రిపేరు చేయుటకు కార్పోరేషన్ వారికి సి.ఎన్.జి. వారు చెల్లించు మొత్తము రిపేర్లకు సరిపోవునని, వారు చెల్లించు మొత్తము కంటే రెట్టింపు వసూలు చేయుటకు మరియు అగ్రిమెంటు వివరాలపై చర్చ జరిపించవలసినదిగా కోరడమైనది.

**శ్రీమతి గుర్రం కనకదుర్గ, 30వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

53/129- 30వ డివిజన్‌లోని కె.ఎల్. రావు పార్కు నందు నమ్మా టాయిలెట్స్ ద్వారా 1 + 2 యూనిట్స్ గలవి 2 టాయిలెట్స్, సిండికేట్ బ్యాంక్ కాలనీ కామన్ సైట్‌లోని పార్కులో 1 + 2 యూనిట్స్ గలవి 1 టాయిలెట్ కావలెను. కావున, త్వరితగతిన నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ జి.వి. నరసింహా రావు, 23వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

54/130- గౌ. మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు క్రీడారంగం అభివృద్ధి చెందాలన్న ఆశయంతో "క్రీడా వికాశ కేంద్రం" క్రింద రూ.2.00 కోట్లను మంజూరు చేసినారు. స్థానిక MLA శ్రీ గద్దె రామ్మోహన్ రావు గారు విద్యతోపాటు క్రీడలు కూడ అభివృద్ధి చెందాలన్న ధ్యేయంతో లక్ష మంది జనాభా గల కృష్ణలంక ప్రాంతంలో "శ్రీ అమరజీవి పొట్టి శ్రీరాములు హైస్కూల్" ప్రాంగణంలో క్రీడలకు ఖాళీ స్థలం ఇప్పించవలసినదిగా ప్రతిపాదించటమైనది. దీనికి సంబంధించిన క్రీడల వివరాలను ఈ

క్రింద తెలియజేయుచున్నాను.

1) వాకింగ్ ట్రాక్, 2) 400/200 Mts., Athletic Track, 3) Kabbadi, 4) Kho-kho, 5) Basket Ball, 6) Volley ball (with diamond mesh), 7) Long jump, 8) Cricket pitch (with nets), 9) Ball Badminton & 10) Any other play field required.

**శ్రీమతి దేవినేని అపర్ణ, 2వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

55/131- 2వ డివిజన్‌లోని విజయలక్ష్మి కాలనీలోని పార్కు స్థలాన్ని కాలనీ కమిటీవారందరూ కలసి బాగుచేసి మొక్కలు నాటి, వాకింగ్ ట్రాక్ వేసుకున్నారు. ఇందుకు రూ.6.5 లక్షలు ఖర్చు అయినది. మరియు కమీషనర్ గారి పేరు మీద లక్ష రూపాయలు డి.డి. తీసి మేయరు గారి ద్వారా కమీషనర్ గార్కి అందజేయటం జరిగినది. ఈ పార్కునకు కీ.శే. బోయపాటి మల్లిఖార్జున రావు గారి పేరు పెట్టటానికి కాలనీ వారందరూ అంగీకరించినందువల్ల ఈ ప్రతిపాదన పెట్టుచున్నాను.

56/132- 2వ డివిజన్‌లోని కరెన్సీ నగర్, శ్రీ రామచంద్ర నగర్, నాగార్జున నగర్, విజయలక్ష్మి కాలనీ, శ్రీనివాస నగర్ బ్యాంక్ కాలనీ, భారతీ నగర్, సుబ్బారావు కాలనీ, సి.టి.ఓ. కాలనీ, గురునానక్ నగర్, అంబేద్కర్ కాలనీ, శ్రీ నగర్ కాలనీ, కనకదుర్గా గెజిటెడ్ ఆఫీసర్స్ కాలనీ, ఎన్.టి.ఆర్. కాలనీ మరియు వెటర్నరీ కాలనీలలోని గల ఖాళీ స్థలాలకు వేకెంట్ ట్యాక్స్ వేసి, ఆయా స్థలాలను మెరకచేసి బాగుచేయించుకోవలసినదిగా ఆయా స్థలాల యజమానులకు నోటీసు యిప్పించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

57/133- 14వ డివిజన్‌లోని యర్రపోతు వారి రోడ్డు నందు కొత్తగా యస్.సి., యస్.టి., ఫండ్స్ నుంచి నిర్మించినటువంటి సామాజిక భవనమును ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటా బడుగు, బలహీన వర్గాలు నివసించే ప్రాంతమునందు ఉన్న నివాసితుల పిల్లల చదువుల కొరకు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారాచంద్రబాబు నాయుడు గారి ఆదేశముల మేరకు ఉన్నత వర్గాల పిల్లలు చదివించే చదువులకు ధీటుగా స్వేచ్ఛాయుత్తమైన, ఆహ్లాదకరమైన మరియు ధృడత్వం కొరకు వారికి కావలసినటువంటి పౌష్టికాహారం అందజేసి నర్సరీ, ఎల్.కె.జి., యు.కె.జి., చదువుల కొరకు మరియు గర్భిణీ స్త్రీలకు ప్రతి రోజు పౌష్ఠిక ఆహారం అందజేయుటకు పైన తెలిపిన ప్రాంతమందు సరియైన భవన సముదాయము లేనందువలన వి.యం.సి. కౌన్సిల్ ద్వారా ICDS ప్రాజెక్టు వారికి సదరు భవనం యొక్క క్రింద భాగాన్ని కేటాయించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, 48వ వార్డు మెంబరు మరియు వై.యస్.ఆర్.సి.పి. ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:**

58/134- అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణీ, బాలింతలకు భోజన కార్యక్రమం కాకుండా యిదివరకటిలా రేషన్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రతిపాదించడమైనది.

59/135- అంగన్‌వాడీ కేంద్రాలు కుదించకుండా ఏరియా వైజ్‌గా వున్న కేంద్రాలు యధాతధంగా నడిచే విధంగా చర్యలు తీసుకోగలరని ప్రతిపాదించడమైనది.

60/136- వనం-మనం కార్యక్రమంలో భాగంగా నాటుతున్న మొక్కల సంరక్షణ విషయంగా సరియైన చర్యలు తీసుకునే విధంగా మరియు ట్రీ గార్డులను పాత డిజైన్ మాదిరి (ఇనుముతో చేసినవి) ఇచ్చే దిశగా చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించడమైనది.

61/137- కృష్ణా పుష్కరాల నేపథ్యంలో తొలగించిన దేవాలయాలు మరల పునర్నిర్మించే దిశగా చర్యలు తీసుకోగలరని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ మద్దా శివశంకర్, 16వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

62/138- నగరపాలక సంస్థ పరిధిలో LED లైట్లు స్టాకు ఉండే విధంగా మరియు లైట్లు వెలగనప్పుడు వెంటనే రిపేరు చేయుటకు మాన్యువల్ పవర్‌ను పెంచే విధంగా 3 సర్కిల్స్ వైజ్‌గా చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, 48వ వార్డు మెంబరు మరియు వై.యస్.ఆర్.సి.పి. ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:**

63/139- నగర పరిధిలోని భవానీపురం క్రైస్తవ శ్మశాన వాటిక, రామలింగేశ్వరనగర్ క్రైస్తవుల స్మశాన వాటిక మరియు మరొక కాశీగా పిలవబడే స్వర్గపురిలను అభివృద్ధిచేసే దిశగా చర్యలు తీసుకోగలరని ప్రతిపాదించడమైనది.

64/140- నగరపాలక సంస్థ ద్వారా చేపట్టే ఏ నిర్మాణాలైనా కాంట్రాక్టర్లు పటిష్టమైన నాణ్యతా ప్రమాణాలు పాటించే దిశగా మరియు అధికారుల పర్యవేక్షణ ఉండే విధంగా తీసుకోగలరని ప్రతిపాదించడమైనది.

65/141- గోదావరి, కృష్ణా నదీ సంగమం వల్ల మరియు వర్షాకాలం అయినందున నీరు బురద రంగులో వస్తున్నది. Water Purification సరిగా జరగటం లేదు. కనుక, Maximum మంచిగా మంచినీరు ప్రజలకు అందించే దిశగా చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

66/142- దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారి విగ్రహాన్ని Control Room ప్రక్కన వున్న పార్కు నందు పున:ప్రతిష్ఠించవలసినదిగా అనుమతి కోరుతూ ప్రతిపాదించడమైనది.

67/143- నగర పరిధిలో నమ్మా టాయిలెట్స్ వెంటనే వాడుకలోకి వచ్చే విధంగా చర్యలు తీసుకోగలరని ప్రతిపాదించడమైనది.

**ఈ క్రింది ప్రతిపాదనను తేది:14-07-2017న జరిగిన ప్రజా ఫిర్యాదుల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, తీర్మానము నెం.7 నందు ఆఫీసు వారిని తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరుటకు విషయము కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించినారు:-**

68/144- గుణదలలో వి.యమ్.సి. ఎంప్లాయీస్‌కి కేటాయించిన ఎంప్లాయీస్ కాలనీలో 650 మంది ప్లాట్స్ రిజిస్ట్రేషన్స్ చేసినారు. వారి నుండి డెవలప్‌మెంట్ అనగా బి.టి. రోడ్లు, నీటి వసతి, వీధి దీపాలు, డ్రైనేజి కాల్వలు మరియు కల్వర్ట్లు నిర్మాణము, ప్లాంటేషన్ వర్క్ మొదలగు అభివృద్ధి పనులకుగాను కార్పోరేషన్ వారు వేసిన అంచనా ఖర్చును షుమారుగా రూ.10 కోట్లను మా నుండి కార్పోరేషన్ 2013-14లో వారు కట్టించుకోవటం జరిగినది. కానీ ఇంత వరకు అభివృద్ధి పనులు చేయలేదు. మేము ఇళ్ళ నిర్మాణము చేయుటకు కావలసిన వసతులు లేక చాలా ఇబ్బందులు పడుచున్నాము. గత కమీషనర్ గారు శ్రీ జి.వీరపాండియన్, ఐ.ఏ.ఎస్., గారు అభివృద్ధి పనులలో భాగంగా వీధి దీపాలు మరియు మంచినీటి సదుపాయమునకు కావలసిన అంచనాలను తయారు చేయమని సర్కిల్-3 ఇ.ఇ. గారికి ఆదేశాలు జారీ చేశారు. కావున, 650 కుటుంబాల వారు కమీషనర్ గారిని

కోరునది ఏమనగా, మా పై దయవుంచి మాకు ఇళ్ళు కట్టుకొనుటకు కావలసిన సదుపాయములు కల్పించవలసినదిగా కోరుచున్నాము.

వివిధ ప్రాంతాల నుండి తీసికొని వచ్చిన చెత్తను మా ప్లాట్స్ స్థలంలోవేసి డంపింగ్ యార్డులా మారుస్తున్నారు. ఈ విషయములో కూడా మీరు సంబంధిత సిబ్బందికి అక్కడి చెత్తను తొలగించుటకు తగిన చర్యలు తీసుకోవలసినదిగా ప్రార్థించుచున్నాము.

(దరఖాస్తుదారులు: శ్రీ జి.వెంకట్రావు, జనరల్ సెక్రటరీ, విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ ఎంప్లాయీస్ కాలనీ డెవలప్మెంట్ సొసైటీ, గుణదల)

**<u>ఈ క్రింది ప్రతిపాదనను తేది:14-07-2017న జరిగిన ప్రజా ఫిర్యాదుల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, తీర్మానము నెం.8 నందు ఆఫీసు వారిని తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరుటకు విషయము కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించినారు:-</u>**

**69/145-** విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ డెవలప్మెంట్ సొసైటీ, గుణదల వారు (Ref.No.63/2017, dt.22-5-2017) ప్రజా ఫిర్యాదుల కమిటీ వారికి ఫిర్యాదు చేసి యున్నారు.

ది.25-5-2017న సాయంత్రం గం.4-00 ల సమయమున సంబంధిత శానిటరీ ఇన్స్పెక్టర్, హెల్త్ ఆఫీసరు మరియు శానిటరీ మేస్త్రీలతో కలిసి సంబంధిత ప్లాట్లను పరిశీలించుట జరిగినది. పరిశీలనలో గమనించిన విషయములు తమ దృష్టికి తీసుకు వస్తున్నాము.

- మొత్తము స్థలం విస్తీర్ణం: ఎ.56.63 సెంట్లు. దీన్ని మూడు విభాగములుగా 100 చ.మీ., 150 చ.మీ., 200 చ.మీ.,లుగా విభజించి కార్పోరేషన్లో వివిధ విభాగములలో పనిచేయుచున్న సిబ్బందికి కేటాయించటం జరిగింది. ఎలాటీలు 3 క్యాటగిరీల దగ్గర నుండి ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంటు ఛార్జీలు (అనగా BT రోడ్లు, 9" డ్రైను, కల్వర్టులు మరియు అవుట్ ఫాల్ డ్రయిన్ నిర్మాణం, మంచినీటి సదుపాయం, ఎలక్ట్రిసిటీ సదుపాయం, ప్లాన్టేషన్ మరియు ట్రీ గార్డుల గురించి) షుమారుగా రూ.10,00,00,000/-లు వసూలు చేసినారు.

- అందులో ఏప్రిల్-2015న రూ.1.50 కోట్లతో కొంత ప్రాంతంలో రబ్బిష్ రోడ్లు మాత్రమే వేసినారు. అప్పటి నుండి ఎటువంటి అభివృద్ధి పనులు జరుగలేదు. సదరు ఇళ్ళ ప్లాట్ల నందు వివిధ రకాల చెత్తను విజయవాడ పరిసర ప్రాంతాల నుండి డంపింగ్ చేయుచున్నారు. అందువల్ల డంపింగ్ యార్డులాగా తయారై ఉన్నది.

మన కార్పోరేషన్ వారి ఇళ్ళ ప్లాట్లలో పేరుకుపోయిన చెత్తను తొలగించి, మనము చేయవలసిన ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి 1) బి.టి.రోడ్లు, 2) 9" డ్రైన్లు కల్వర్టు మరియు అవుట్ ఫాల్ డ్రైన్లు, 3) మంచినీటి సదుపాయం, 4) ఎలక్ట్రిసిటీ సదుపాయం, 5) ప్లాన్టేషన్ మరియు ట్రీ గార్డులు మొదలుగునవి ఏర్పాటు చేయుటకు తగు చర్యలు వీలైనంత త్వరగా చేపట్టవలసినదిగా కోరటమైనది.

(దరఖాస్తుదారురాలు: శ్రీమతి గుర్రం కనకదుర్గ, 30వ వార్డు మెంబర్ మరియు ఛైర్మన్, ప్రజా ఫిర్యాదుల ప్రత్యేక కమిటీ)

****

**ది.09-08-2017 బుధవారం ఉదయం గం.10.30 ని.లకు జరుగు సాధారణ సర్వ సభ్య సమావేశములో కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు**

70/146- విజయవాడ నగరపాలక సంస్థ పరిధి నందు గల ఎ.పి.ఐ.ఐ.సి., కాలనీ, ఆటోనగర్‌లోని ఎల్.పి. నెం.28/86లో 1500 చ.గ.ల ఖాళీ స్థలమును ప్రపంచ బ్యాంకు ఆర్థిక సహాయముతో రీజనల్ ఆఫీసు-కం-లేబొరేటరీ నిర్మాణము చేసుకొనుటకు ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారికి ది.27-05-2003న విజయవాడ నగరపాలక సంస్థ స్వాధీనపరచడమైనది. సదరు స్థలమునకు కలెక్టర్ కృష్ణా, మచిలీపట్నం వారు నిర్ణయించిన రేటు చ.గ.నకు రూ.35,000/-లు చొప్పున చెల్లించవలసిన మొత్తము రూ.5,25,00,000/-లు పూర్తిగా చెల్లించడమైనది. ఆ స్థలమును ఎ.పి.పి.సి.బి. రిజిస్ట్రేషన్ చేసుకొనవలసియున్నది.

ప్రభుత్వము మెమో నెం.267841/జె2/2017, ది.25-04-2017 నందు సదరు విషయమును ర్యాటిఫై నిమిత్తము కౌన్సిల్ ముందు వుంచి కౌన్సిల్ తీర్మానము నకలును ప్రభుత్వము వారికి సమర్పించవలసినదిగా కోరియున్నారు.

అందుపై ప్రభుత్వము వారికి సమాచారము ఇవ్వవలసియున్నందున ఆఫీసు వారు తీసుకున్న చర్యను ర్యాటిఫై చేయుటకు కౌన్సిల్ ముందు వుంచడమైనది.
(ఆర్.సి.జి2-121476/2009)

71/147- విజయవాడ నగరపాలక సంస్థ ఉద్యానవన విభాగంలో సెంట్రల్ డివైడర్, గ్రీన్ బెల్టులు మరియు పచ్చదనం నిర్వహణ కొరకు 91 మంది పర్మినెంట్ వర్కర్స్ మరియు 22 DWCUA / CMEY గ్రూపుల ద్వారా షుమారు 144 మంది వర్కర్లు విధులు నిర్వహించడం జరుగుచున్నది. సదరు వర్కర్స్ వివిధ పార్కుల నందు పాదులు చేయుట, కలుపు మొక్కలు పీకుట, 103 కంప్లైంట్లును పూర్తి చేయుట, అవసరమైనచోట్ల కొమ్మలు తొలగించుట, కొత్త పార్కులను అభివృద్ధి చేయుట, తోట పనులు, నర్సరీలలో మొక్కలు పెంచుట, ఊడ్చుట, చెత్త ఎత్తుట మొదలగు పనులు చేయుదురు.

ఉద్యానవన శాఖ నందు ఉన్న పర్మినెంట్ వర్కర్లు తక్కువగా ఉన్నందున పైన పేర్కొన్న పనులు నిర్వహించుటకుగాను యు.సి.డి. ద్వారా 144 మంది వర్కర్స్ 22 గ్రూపుల ద్వారా పై నిబంధనలకు అనుగుణంగా గతంలో కేటాయించబడినారు. వీరు కార్పోరేషన్ వారు పొందుపర్చిన నియమ నిబంధనలకు లోబడి అంగీకార పత్రము సమర్పించి ఆయా పనులు నిర్వహించడం జరుగుచున్నది. సదరు గ్రూపుల కాల పరిమితి ది.30-09-2017 వరకు స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.213, తేది: 19-07-2017 నందు వారిని కొనసాగించుటకు ఆమోదించియున్నారు.

సదరు వర్కర్స్‌నకు గవర్నమెంట్ వారి G.O.Ms.No.224, dt.13-10-2015 ననుసరించి కనీస వేతనము రూ.11,000/-లు చెల్లించవలసియున్నది. 6 నెలల కాలమునకుగాను అనగా 144 మంది వర్కర్లకుగాను ది.01-10-2017 నుండి ది.31-03-2018 వరకు సుమారుగా రూ.95 లక్షలు అంచనా వ్యయం అవసరమగును. కనీస వేతనముతో పాటుగా ఇన్సూరెన్సు ఈ.పి.ఎఫ్. లందు యజమాని వాటాతో సహా కలిపి మరియు ఇ.ఎస్.ఐ. కూడా చెల్లించవలసియున్నది. సదరు ఖర్చు నిమిత్తము 2017-2018 సంవత్సరము బడ్జెట్ అంచనాల యందు ఎవెన్యూ మరియు తోటల నిర్వహణ పద్దు నెం.230-51-01 నందు రూ.200 లక్షలు కేటాయించడమైనది.

కావున, సదరు 22 గ్రూపులకు చెందిన 144 మందిని 6 నెలల కాలముపాటు అనగా ది.01-10-2017 నుండి ది.31-03-2018 వరకు కొనసాగించుటకు కౌన్సిల్ వారి అనుమతి కోరుచూ వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.No.H2-127725/15).

72/148- స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.235, ది.03-08-2017 చదవటమైనది.

**సర్కిల్-I ఏరియాలోని ఘంటసాల వెంకటేశ్వర రావు కమర్షియల్ కాంప్లెక్సు, భవానిపురం యం.సి. షాపింగ్ కాంప్లెక్సు, రాజీవ్‌గాంధీ యం.సి.వి. హోల్‌సేల్ వెజిటబుల్ మార్కెట్, కాళేశ్వరరావు యం.సి. జనరల్ మార్కెట్ షాపింగ్ కాంప్లెక్సు, కాకరపర్తి భావన్నారాయణ కమర్షియల్ కాంప్లెక్సు, గాంధిజీ మిని క్లాత్ మార్కెట్, రాంగోపాల్ సత్రం స్టాల్స్, హనుమంతరాయ ఫిష్ మార్కెట్, న్యూ కాళేశ్వరరావు జనరల్ మార్కెట్** నందలి జాబితాలో చూపిన విధముగా షాపుల లీజుకాలములు పూర్తి అయినందున సదరు షాపుల ప్రస్తుతము ఉన్న నెలసరి అద్దెపై 3 సంవత్సరముల కాలమునకు 33 1/3% పెంపుదల చేసి లీజుకాలము పొడిగించుటకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచటమైనది (షాపుల వారి జాబితా జతపరచడమైనది).

సదరు విషయమై స్థాయీ సంఘము వారి ముందు ఉంచగా తీర్మానము నెం.460 ది.08-02-2017 ద్వారా స్థాయీ సంఘము వారు "రికార్డులు పరిశీలనార్ధము వాయిదా వేయడమైనది".

తదుపరి, స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.519, ది.10-03-2017 నందు "ఒరిజినల్ లీజుదారులను గుర్తించి షాపులలో ఉన్న సబ్ లీజుదారులపై చర్యలు తీసుకొనవలసినదిగాను, అలాగే ఒరిజినల్ లీజుదారుల నుండి కమీషనరు గారి పేరుతో లీజు ఎక్స్‌టెన్షన్ కొరకు అర్జీలు సేకరించవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది".

పైన తెలిపిన తీర్మానము ప్రకారము లీజుదారులందరికి నోటీసులు జారీచేసి, వారి నుండి అర్జీలను స్వీకరించి మరియు సబ్ లీజుదారుల వివరములు తెలియజేయడమైనది. తదుపరి స్థాయీ సంఘము వారి ముందు ఉంచగా, స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.31 ది.06-04-2017 ద్వారా ఈ క్రింద తెలియజేయబడిన ప్రకారము తీర్మానము ఆమోదించినారు.

1) లీజు రెన్యూవల్ చేయుటకుగాను లీజుదారుడు ముందుగా కార్పోరేషన్‌తో రిజిష్టరు అగ్రిమెంటు 45 రోజులలో చేసుకొనవలయును. లేని యెడల కార్పోరేషన్ నిబంధనల ప్రకారము చట్టరీత్యా చర్యలు తీసుకొనవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

2) గుర్తించబడిన సబ్ లీజుదారుల అర్జీలను పరిశీలనార్ధము స్వీకరించవలసినదిగా సంబంధిత అధికారులను ఆదేశించుచూ తీర్మానించడమైనది".

సదరు విషయమై, పైన తెలిపిన సర్కిల్-I పరిధిలో గల కాంప్లెక్సుల (జాబితా ప్రకారము) నందు 138 షాపుల లీజుదారులకుగాను 94 మంది లీజు రెన్యువల్ అగ్రిమెంటు రిజిస్ట్రేషన్ కొరకు మరియు 8 మంది పేరు మార్పు కొరకు సుముఖత (Consent) అర్జీలను యిచ్చియున్నారు. మరియు పైన తెలిపిన కాంప్లెక్సులలోని 40 మంది యితర లీజుదారులు (ప్రస్తుతము లీజు రెన్యువల్స్ జాబితాలో లేనివారు) Consents యిచ్చియున్నారు (స్టేట్‌మెంట్ జతచేయడమైనది).

ఇందుపై, లీజు అగ్రిమెంట్లు రిజిష్టరు చేయుటకు ముందుగా లీజు ఉత్తర్వులు మంజూరు చేసియుండవలయునని మరియు ప్రస్తుతము అమలులో ఉన్న లీజుకాలమునకు ఉత్తర్వులు నందు పేర్కొనబడిన పెంచిన అద్దెపై స్టాంప్ డ్యూటీ, యితర ఛార్జీలు లెక్కించవలసియున్నదని రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ అధికారులు తెలియజేసినారు మరియు విడివిడిగా ఒక్కొక్క లీజుదారునకు రిజిస్ట్రేషన్ చేయవలసియున్నందున రోజుకు సుమారు 10 మంది లీజుదారుల యొక్క లీజు అగ్రిమెంట్లను మాత్రమే రిజిస్ట్రేషన్ చేయుటకు వీలుపడునని తెలియజేసినారు.

స్థాయీ సంఘము వారు తీర్మానము నెం.235, ది.03-08-2017 ద్వారా "కార్పోరేషన్‌కు ఆదాయవనరులకు సంబంధించిన అంశము కనుక కౌన్సిల్‌లో గౌరవ సభ్యులందరి అభిప్రాయము మేరకు నిర్ణయము తీసుకొనుటకుగాను కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది".

కావున, జాబితాలో చూపబడిన షాపుల లీజులు ప్రతి మూడు సంవత్సరములకు ప్రస్తుత అద్దెపై 33 1/3% పెంచి రెన్యువల్ చేయవలసినదిగాను, తదుపరి లీజుదారులు తమ సొంత ఖర్చులతో లీజు అగ్రిమెంటు రిజిష్ట్రేషన్ చేసుకొనుటకు అనుమతి మంజూరు చేయవలసినదిగాను మరియు సబ్ లీజుదారులు పేరు మార్పు కొరకు దాఖలు చేసిన అర్జీలపై నిర్ణయము తీసుకొనుటకు కౌన్సిలు వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవటమైనది.
(Rc.N1-159374/2016)

73/149- స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.236, ది.03-08-2017 చదవటమైనది.

**సర్కిల్-I ఏరియాలోని ఘంటసాల వెంకటేశ్వర రావు కమర్షియల్ కాంప్లెక్సు, భవానిపురం యం.సి. షాపింగ్ కాంప్లెక్సు, కాళేశ్వరరావు యం.సి. జనరల్ మార్కెట్ షాపింగ్ కాంప్లెక్సు, లాల్ బహదూర్ శాస్త్రి యం.సి. హోల్‌సేల్ క్లాత్ మార్కెట్, కాకరపర్తి భావన్నారాయణ కమర్షియల్ కాంప్లెక్సు, పాదర్తి సుందరమ్మ హై స్కూల్ షాపింగ్ కాంప్లెక్సు, చిట్టినగర్ మార్కెట్ కమర్షియల్ కాంప్లెక్సు, చిట్టినగర్ కమర్షియల్ కాంప్లెక్సు-2, రాంగోపాల్ సత్రం స్టాల్స్, హనుమంతరాయ ఫిష్ మార్కెట్, న్యూ కాళేశ్వరరావు జనరల్ మార్కెట్, హోల్‌సేల్ ఫ్లవర్ మార్కెట్, విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ క్యాంటీన్, కె.బి.యన్ కాంప్లెక్సు దగ్గర గల డ్వాక్వా బజార్ స్టాల్, గాంధీజీ మిని క్లాత్ మార్కెట్** నందలి జాబితాలో చూపిన విధముగా షాపుల లీజుకాలములు పూర్తి అయినందున సదరు షాపుల ప్రస్తుతము ఉన్న నెలసరి అద్దెపై 3 సంవత్సరముల కాలమునకు 33 1/3% పెంపుదల చేసి లీజుకాలము పొడిగించుటకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచటమైనది (షాపుల వారి జాబితా జతపరచడమైనది).

సదరు ప్రతిపాదనలపై స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.125, ది.27-06-2016 ద్వారా "స్థాయీ సంఘము వారి పరిశీలనార్థము వాయిదా వేయడమైనది"

తదుపరి, విజయవాడ నగరములో కృష్ణా పుష్కరములు-2016 సందర్భముగా రోడ్ల వెడల్పు చేయు సమయమున, కనకదుర్గా ఫ్లై ఓవర్ నిర్మాణము కొరకు కొన్ని కాంప్లెక్సులు మరియు కొన్ని షాపులు తొలగించినారు. తొలగించిన షాపులను తీసి, మిగిలిన షాపులకు (షాపుల యొక్క లీజు రెన్యూవల్ జాబితాలు జతపరచడమైనది) అనగా ప్రస్తుతము వ్యాపారము జరుగుచున్న షాపులకు గల ప్రస్తుత అద్దెపై 33 1/3% పెంపుదల చేసి, మూడు సంవత్సరముల కాలమునకు లీజు పొడిగించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచగా, స్థాయీ సంఘము వారు తీర్మానము నెం.461 ది.08-02-2017 ద్వారా "రికార్డులు పరిశీలనార్థము వాయిదా వేయడమైనది" గా తీర్మానించినారు.

తదుపరి, స్థాయీ సంఘము వారు వారి తీర్మానము నెం.520, ది.10-03-2017 నందు "ఒరిజినల్ లీజుదారులను గుర్తించి షాపులలో ఉన్న సబ్ లీజుదారులపై చర్యలు తీసుకొనవలసినదిగాను, అలాగే ఒరిజినల్ లీజుదారుల నుండి కమీషనరు గారి పేరుతో లీజు ఎక్స్‌టెన్షన్ కొరకు అర్జీలు సేకరించవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది" .

పైన తెలిపిన తీర్మానము ప్రకారము లీజుదారులందరికి నోటీసులు జారీచేసి, వారి నుండి అర్జీలను స్వీకరించి మరియు సబ్ లీజుదారుల వివరములు తెలియజేయడమైనది. తదుపరి స్థాయీ సంఘము వారి ముందు ఉంచగా, స్థాయీ సంఘము వారు తీర్మానము నెం.32 ది.06-04-2017 ద్వారా ఈ క్రింద తెలియజేయబడిన ప్రకారము తీర్మానము ఆమోదించినారు.

1) లీజు రెన్యూవల్ చేయుటకుగాను లీజుదారుడు ముందుగా కార్పోరేషన్‌తో రిజిష్టరు అగ్రిమెంటు 45 రోజులలో చేసుకొనవలయును. లేని యెడల కార్పోరేషన్ నిబంధనల ప్రకారము చట్టరీత్యా చర్యలు తీసుకొనవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

2) గుర్తించబడిన సబ్ లీజుదారుల అర్జీలను పరిశీలనార్థము స్వీకరించవలసినదిగా సంబంధిత అధికారులను ఆదేశించుచూ తీర్మానించడమైనది".

సదరు విషయమై, పైన తెలిపిన సర్కిల్-I పరిధిలో గల కాంప్లెక్సుల (జాబితా ప్రకారము) నందు 285 షాపుల లీజుదారులకుగాను 175 మంది లీజు రెన్యువల్ అగ్రిమెంటు రిజిష్ట్రేషన్ కొరకు మరియు 16 మంది పేరు మార్పు కొరకు సుముఖత (Consent) అర్జీలను యిచ్చియున్నారు. మరియు పైన తెలిపిన కాంప్లెక్సులలోని 22 మంది యితర లీజుదారులు (ప్రస్తుతము లీజు రెన్యువల్స్ జాబితాలో లేనివారు) Consents యిచ్చియున్నారు (స్టేట్‌మెంట్ జతచేయడమైనది).

లీజు అగ్రిమెంట్లు రిజిష్టరు చేయుటకు ముందుగా లీజు ఉత్తర్వులు మంజూరు చేసియుండవలయునని మరియు ప్రస్తుతము అమలులో ఉన్న లీజుకాలమునకు ఉత్తర్వులు నందు పేర్కొనబడిన పెంచిన అద్దెపై స్టాంప్ డ్యూటీ, యితర ఛార్జీలు లెక్కించవలసియున్నదని రిజిష్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ అధికారులు తెలియజేసినారు మరియు విడివిడిగా ఒక్కొక్క లీజుదారునకు రిజిష్ట్రేషన్ చేయవలసియున్నందున రోజుకు సుమారు 10 మంది లీజుదారుల యొక్క లీజు అగ్రిమెంట్లను మాత్రమే రిజిష్ట్రేషన్ చేయుటకు వీలుపడునని తెలియజేసినారు.

స్థాయీ సంఘము వారు తీర్మానము నెం.236, ది.03-08-2017 ద్వారా "కార్పోరేషన్‌కు ఆదాయవనరులకు సంబంధించిన అంశము కనుక కౌన్సిల్‌లో గౌరవ సభ్యులందరి అభిప్రాయము మేరకు నిర్ణయము తీసుకొనుటకుగాను కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది".

కావున, జాబితాలో చూపబడిన షాపుల లీజులు ప్రతి మూడు సంవత్సరములకు ప్రస్తుత అద్దెపై 33 1/3% పెంచి రెన్యువల్ చేయవలసినదిగాను, తదుపరి లీజుదారులు తమ సొంత ఖర్చులతో లీజు అగ్రిమెంటు రిజిష్ట్రేషన్ చేసుకొనుటకు అనుమతి మంజూరు చేయవలసినదిగాను మరియు సబ్ లీజుదారులు పేరు మార్పు కొరకు దాఖలు చేసిన అర్జీలపై నిర్ణయము తీసుకొనుటకు కౌన్సిలు వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవటమైనది.
(Rc.N1-127850/2016)

74/150- స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.237, ది.03-08-2017 చదవటమైనది.

**సర్కిల్-II ఏరియాలోని గోవిందరాజుల మార్కెట్ షాపింగ్ కాంప్లెక్సు, మహంతి మార్కెట్ కాంప్లెక్సు, వెలిదెండ్ల హనుమంతరాయ కమర్షియల్ కాంప్లెక్సు, డా.యన్.టి.ఆర్. పార్కింగ్ కం కమర్షియల్ కాంప్లెక్సు, అరండల్ మున్సిపల్ కార్పోరేషన్ కాంప్లెక్సు, అజిత్‌సింగ్ నగర్ యం.కె.బేగ్ షాపింగ్ కాంప్లెక్సు, సింగ్‌నగర్ స్టేడియం కాంప్లెక్సు, మధురానగర్ షాపింగ్ కాంప్లెక్సు, దుర్గాపురం మార్కెట్ షాపింగ్ కాంప్లెక్సు, రాజగోపాలాచారి మార్కెట్ కాంప్లెక్సు, రాజగోపాలాచారి మార్కెట్ న్యూ షాప్స్ కాంప్లెక్సు, సన్యాసిరాజు స్ట్రీట్ కాంప్లెక్సు, గరిమెళ్ల సత్యనారాయణ షాపింగ్ కాంప్లెక్సు-II, శ్రీకృష్ణదేవరాయ షాపింగ్ కాంప్లెక్సు, రెహమాన్ పార్క్ షాప్స్, గుజ్జుల సరళాదేవి కళ్యాణమండపము సమీపమున స్టాల్స్, శాంతి నగర్ మార్కెట్, ప్రకాష్‌నగర్ ఫిష్ మార్కెట్‌ల** నందలి జాబితాలో చూపిన విధముగా షాపుల లీజుకాలములు పూర్తి అయినందున సదరు షాపుల ప్రస్తుతము ఉన్న నెలసరి అద్దెపై 3 సంవత్సరముల

కాలమునకు 33 1/3% పెంపుదల చేసి లీజుకాలము పొడిగించుటకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచటమైనది (షాపుల వారి జాబితా జతపరచడమైనది).

సదరు ప్రతిపాదనలపై, స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.484, ది.10-03-2017 ద్వారా "షాపుల లీజులు పున:పరిశీలించవలసినదిగా తీర్మానించడమైనది".

సదరు తీర్మానము ప్రకారము, రెన్యువల్ చేయవలసిన షాపుల లీజులను పున:పరిశీలించి షాపుల నందలి సబ్ లీజుదారులను గుర్తించి జాబితాను తయారుచేసి, సదరు సబ్ లీజుల యొక్క షాపుల లీజుల విషయములో నిర్ణయము కొరకు మరియు మిగిలిన షాపుల యొక్క లీజుకాలము పొడిగించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచగా స్థాయీ సంఘము వారు తీర్మానము నెం.33, ది.06-04-2017 ద్వారా ఈ క్రింద తెలియజేయబడిన ప్రకారము తీర్మానము ఆమోదించినారు.

1) రాజగోపాలాచారి మార్కెట్ కాంప్లెక్సు మరియు రాజగోపాలాచారి న్యూ షాపింగ్ కాంప్లెక్సుల యొక్క లీజుదారులను మినహాయించుచూ మిగిలిన లీజుదారుల లీజు రెన్యువల్ చేయుటకుగాను లీజుదారుడు ముందుగా కార్పోరేషన్‌తో రిజిష్టరు అగ్రిమెంటు 45 రోజలలో చేసుకొనవలయును. లేని యెడల కార్పోరేషన్ నిబంధనల ప్రకారము చట్టరీత్యా చర్యలు తీసుకొనవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.
2) గుర్తించబడిన సబ్ లీజుదారుల అర్జీలను పరిశీలనార్ధము స్వీకరించవలసినదిగా సంబంధిత అధికారులను ఆదేశించుచూ తీర్మానించడమైనది".

సదరు విషయమై, పైన తెలిపిన సర్కిల్-II పరిధిలో గల కాంప్లెక్సుల (జాబితా ప్రకారము) నందు 138 షాపుల లీజుదారులకుగాను 97 మంది లీజు రెన్యువల్ అగ్రిమెంటు రిజిష్ట్రేషన్ కొరకు మరియు 38 మంది పేరు మార్పు కొరకు సుముఖత (Consent) అర్జీలను యిచ్చియున్నారు. మరియు పైన తెలిపిన కాంప్లెక్సులలోని 47 మంది యితర లీజుదారులు (ప్రస్తుతము లీజు రెన్యువల్స్ జాబితాలో లేనివారు) Consents యిచ్చియున్నారు (స్టేట్‌మెంట్ జతచేయడమైనది).

లీజు అగ్రిమెంట్లు రిజిష్టరు చేయుటకు ముందుగా లీజు ఉత్తర్వులు మంజూరు చేసియుండవలయునని మరియు ప్రస్తుతము అమలులో ఉన్న లీజుకాలమునకు ఉత్తర్వులు నందు పేర్కొనబడిన పెంచిన అద్దెపై స్టాంప్ డ్యూటీ, యితర ఛార్జీలు లెక్కించవలసియున్నదని రిజిష్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ అధికారులు తెలియజేసినారు మరియు విడివిడిగా ఒక్కొక్క లీజుదారునకు రిజిష్ట్రేషన్ చేయవలసియున్నందున రోజుకు సుమారు 10 మంది లీజుదారుల యొక్క లీజు అగ్రిమెంట్లను మాత్రమే రిజిష్ట్రేషన్ చేయుటకు వీలుపడునని తెలియజేసినారు.

స్థాయీ సంఘము వారు తీర్మానము నెం.237, ది.03-08-2017 ద్వారా "కార్పోరేషన్‌కు ఆదాయవనరులకు సంబంధించిన అంశము కనుక కౌన్సిల్‌లో గౌరవ సభ్యులందరి అభిప్రాయము మేరకు నిర్ణయము తీసుకొనుటకుగాను కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది".

కావున, జాబితాలో చూపబడిన షాపుల లీజులు ప్రతి మూడు సంవత్సరములకు ప్రస్తుత అద్దెపై 33 1/3% పెంచి రెన్యువల్ చేయవలసినదిగాను, తదుపరి లీజుదారులు తమ సొంత ఖర్చులతో లీజు అగ్రిమెంటు రిజిష్ట్రేషన్ చేసుకొనుటకు అనుమతి మంజూరు చేయవలసినదిగాను మరియు సబ్ లీజుదారులు పేరు మార్పు కొరకు దాఖలు చేసిన అర్జీలపై నిర్ణయము తీసుకొనుటకు కౌన్సిలు వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవటమైనది.

(Rc.N3-159377/2016)

75/151- స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.238, ది.03-08-2017 చదవటమైనది.

**సర్కిల్-III ఏరియాలోని దర్శిపేట వెజిటబుల్ మార్కెట్, పటమటలంక, కృష్ణలంక షాపింగ్ కాంప్లెక్సు, బియ్యపు కొట్ల బజార్ కాంప్లెక్సు, ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పోరేషన్ స్టేడియం కాంప్లెక్సుల** నందలి జాబితాలో చూపిన విధముగా షాపుల లీజుకాలములు పూర్తి అయినందున సదరు షాపుల ప్రస్తుతము ఉన్న నెలసరి అద్దెపై 3 సంవత్సరముల కాలమునకు 33 1/3% పెంపుదల చేసి లీజుకాలము పొడిగించుటకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచటమైనది (షాపుల వారి జాబితా జతపరచడమైనది).

సదరు విషయమై స్థాయీ సంఘము వారి ముందు ఉంచగా తీర్మానము నెం.485 ది.10-02-2017 ద్వారా స్థాయీ సంఘము వారు "షాపుల లీజులు పునఃపరిశీలించవలసినదిగా తీర్మానించడమైనది" .

సదరు తీర్మానము ప్రకారము, రెన్యువల్ చేయవలసిన షాపుల లీజులను పునఃపరిశీలించి షాపుల నందలి సబ్-లీజుదారులను గుర్తించి జాబితాలను తయారుచేసి సదరు సబ్-లీజుల యొక్క షాపుల లీజుల విషయములో మరియు మిగిలిన షాపుల యొక్క లీజుకాలము పొడిగించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచగా తీర్మానము నెం.34, ది.06-04-2017 ద్వారా ఈ క్రింద తెలియజేయబడిన ప్రకారము తీర్మానము ఆమోదించినారు.

1) లీజు రెన్యూవల్ చేయుటకుగాను లీజుదారుడు ముందుగా కార్పోరేషన్‌తో రిజిష్టరు అగ్రిమెంటు 45 రోజులలో చేసుకొనవలయును. లేని యెడల కార్పోరేషన్ నిబంధనల ప్రకారము చట్టరీత్యా చర్యలు తీసుకొనవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

2) గుర్తించబడిన సబ్ లీజుదారుల అర్జీలను పరిశీలనార్ధము స్వీకరించవలసినదిగా సంబంధిత అధికారులను ఆదేశించుచూ తీర్మానించడమైనది".

సదరు విషయమై, పైన తెలిపిన సర్కిల్-III పరిధిలో గల కాంప్లెక్సుల (జాబితా ప్రకారము) నందు 8 షాపుల లీజుదారులకుగాను 6 మంది లీజు రెన్యువల్ అగ్రిమెంటు రిజిస్ట్రేషన్ కొరకు మరియు 2 మంది పేరు మార్పు కొరకు సుముఖత (Consent) అర్జీలను యిచ్చియున్నారు. మరియు పైన తెలిపిన కాంప్లెక్సులలోని 33 మంది యితర లీజుదారులు (ప్రస్తుతము లీజు రెన్యువల్స్ జాబితాలో లేనివారు) Consents యిచ్చియున్నారు (స్టేట్‌మెంట్ జతచేయడమైనది).

లీజు అగ్రిమెంట్లు రిజిష్టరు చేయుటకు ముందుగా లీజు ఉత్తర్వులు మంజూరు చేసియుండవలయునని మరియు ప్రస్తుతము అమలులో ఉన్న లీజుకాలమునకు ఉత్తర్వులు నందు పేర్కొనబడిన పెంచిన అద్దెపై స్టాంప్ డ్యూటీ, యితర ఛార్జీలు లెక్కించవలసియున్నదని రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ అధికారులు తెలియజేసినారు మరియు విడివిడిగా ఒక్కొక్క లీజుదారునకు రిజిస్ట్రేషన్ చేయవలసియున్నందున రోజుకు సుమారు 10 మంది లీజుదారుల యొక్క లీజు అగ్రిమెంట్లను మాత్రమే రిజిస్ట్రేషన్ చేయుటకు వీలుపడునని తెలియజేసినారు.

స్థాయీ సంఘము వారు తీర్మానము నెం.238, ది.03-08-2017 ద్వారా "కార్పోరేషన్‌కు ఆదాయవనరులకు సంబంధించిన అంశము కనుక కౌన్సిల్‌లో గౌరవ సభ్యులందరి అభిప్రాయము మేరకు నిర్ణయము తీసుకొనుటకుగాను కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది".

కావున, జాబితాలో చూపబడిన షాపుల లీజులు ప్రతి మూడు సంవత్సరములకు ప్రస్తుత అద్దెపై 33 1/3% పెంచి రెన్యువల్ చేయవలసినదిగాను, తదుపరి లీజుదారులు తమ సొంత ఖర్చులతో లీజు అగ్రిమెంటు రిజిష్ట్రేషన్ చేసుకొనుటకు అనుమతి మంజూరు చేయవలసినదిగాను మరియు సబ్ లీజుదారులు పేరు మార్పు కొరకు దాఖలు చేసిన అర్జీలపై నిర్ణయము తీసుకొనుటకు కౌన్సిలు వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవటమైనది.
(Rc.N5-159379/2016)

76/152- కౌన్సిలు వారి తీర్మానము నెం.459, తేది. 21-02-2017 చదవటమైనది.

విజయవాడ నగరపాలక సంస్థ ఆధీనములో గల తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రము బైలాస్ ప్రకారము వివిధ కార్యక్రమములకు కేటాయింపు చేయుటకు ధరలను మరియు యితర ఛార్జీలను వసూలు కొరకు సదరు అంశమును కౌన్సిల్ వారి నిర్ణయము కొరకు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.459, ది.21-02-2017 ద్వారా "అధికారులతో కలిపి మేయరు, డిప్యూటి మేయరు, ఫ్లోరు లీడరు, స్థానిక కార్పోరేటరుతో కమిటీని ఏర్పాటు చేసి తదుపరి సమావేశము నందు వుంచవలసినదిగా కోరుతూ వాయిదా వేయడమైనది".

పైన తెలియజేసిన తీర్మానము ననుసరించి విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన **తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రము** నిర్వహణ కొరకు అమలుపరచు బైలాస్‌ను, నిబంధనలను తయారు చేసిన వాటిని పరిశీలించుటకున్నూ వసూలు చేయవలసిన టారిఫ్, యితర ఛార్జీలను ప్రతిపాదనలుగా నివేదిక సమర్పించు నిమిత్తము ఈ క్రింద తెలిపిన సభ్యులతో అనగా మేయర్, డిప్యూటీ మేయర్, ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పోరేటర్ మరియు యితర అధికారులతో కలిపి కమిటీని ఏర్పాటు చేయటమైనది.

| వరుస నెం. | పేరు | హోదా |
|---|---|---|
| 1 | శ్రీ కోనేరు శ్రీధర్, గౌరవ మేయరు | ఛైర్మన్ |
| 2 | శ్రీ గోగుల రమణా రావు, డిప్యూటీ మేయరు | మెంబరు |
| 3 | శ్రీ గుండారపు హరిబాబు, ఫ్లోర్ లీడరు | మెంబరు |
| 4 | శ్రీ ముప్పా వెంకటేశ్వర రావు, స్థానిక కార్పోరేటర్ | మెంబరు |
| 5 | శ్రీ డి.చంద్రశేఖర్, అడిషనల్ కమీషనరు (జనరల్) | మెంబరు |
| 6 | శ్రీ కె.నరసింహమూర్తి, అడిషనల్ కమీషనరు (ప్రాజెక్ట్స్) | మెంబరు |
| 7 | శ్రీ పి.ఆదిశేషు, ఛీఫ్ ఇంజనీర్ i/c. | మెంబరు |
| 8 | శ్రీ జె.శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-II (WD) | మెంబరు |
| 9 | శ్రీ ఇ. అశోక్ మౌర్య, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ | మెంబరు |
| 10 | శ్రీ సిహెచ్.కృష్ణమూర్తి, ఎస్టేట్ ఆఫీసర్ | మెంబరు & కన్వీనర్ |

తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రము నిర్వహణ, వివిధ కార్యాక్రమములకు టారిఫ్ నిర్ణయించుటకు, బైలాస్ మరియు నిబంధనలపై చర్చించి నిర్ణయము తీసుకొనుటకు పై పట్టికలో తెలియచేయబడిన సభ్యులతో కమిటీని ఏర్పాటు చేయుటకు అనుమతి కోరటమైనది.

పైన తెలియజేయబడిన కౌన్సిల్ వారి తీర్మానము నెం.459, తేది.21-02-2017 ప్రకారము ఏర్పాటు చేయబడిన కమిటీపై తగు నిర్ణయము కొరకు కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N4-152541/2014)

77/153- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో తాడంకి వారి వీధి నందు గల కొంత స్థలము నిరూపయోగముగా ఉన్నదని రాత్రుళ్లు అసాంఘిక శక్తులు ఆసరా చేసుకొని ఉంటున్నందున సదరు ఖాళీ స్థలములో 500 చదరపు గజములను బ్రహ్మకుమారి సమాజం వారికి కేటాయించవలసినదిగా శ్రీ గండూరి మహేష్, 47 వ డివిజన్ కార్పోరేటర్ గారు కౌన్సిల్ నందు ప్రతిపాదన సమర్పించినారు.

పైన తెలియజేయబడిన ప్రతిపాదనలపై, కౌన్సిల్ వారు " సెంటర్ ఇన్‌ఛార్జి వరల్డ్ రెన్యువల్ స్పిరిట్యువల్ ట్రస్ట్, బ్రహ్మకుమారి సంస్థ అనుబంధ సంస్థ వారు సత్యనారాయణపురం, తాడంకి వారి వీధిలో నగరపాలక సంస్థకు చెందిన నిరూపయోగముగా ఉన్న 500 చ.గ.ల స్థలమును 25 సంవత్సరముల కాలమునకు లీజు కోరియున్నారు. వారి యొక్క విన్నపమును పరిశీలించి, 3 సంవత్సరముల కాలమునకు లీజుకిచ్చుటకు ఆమోదము తెలుపుతూ, లీజు విధివిధానములను రూపొందించవలసినదిగా కమీషనరు గారిని కోరడమైనది. మిగిలిన 22 సంవత్సరముల కాలమునకు రాష్ట్ర ప్రభుత్వ అనుమతికి లోబడి లీజుకిచ్చుటకు తీర్మానించడమైనది" అని తీర్మానము నెం.112, ది.4-04-2016 ద్వారా ఆమోదించినారు.

పై విషయమై, వరల్డ్ రెన్యువల్ స్పిరిట్యువల్ ట్రస్ట్ వారికి అద్దె ప్రాతిపదికన 8వ వార్డు, యన్.టి.యస్. నెం.2829లో గల 500 చ.గ.ల స్థలమునకు అద్దె నిర్ణయించుటకు ప్రభుత్వము వారికి Rc.N5-113458/2016, dt.21-10-2016 ద్వారా లేఖ వ్రాయుట జరిగినది.

తదుపరి ప్రభుత్వము వారు పైన తెలియజేయబడిన లీజు విషయములను పరిశీలించి, ప్రభుత్వము వారు G.O.Ms.No.257 MA & UD (J2) Department dt.28.06.2017 ద్వారా విజయవాడ నగరము నందు సత్యనారాయణపురం, 8వ వార్డు, బ్లాక్ నెం.45, తాడంకి వారి వీధి, యన్.టి.యస్. నెం.2829లో 498.55 చదరపు గజముల లీజు అద్దె సంవత్సరమునకు రూ.25,000/- చొప్పున 25 సంవత్సరముల కాలము అద్దె ప్రాతిపదికన బ్రహ్మకుమారి (వరల్డ్ రెన్యువల్ స్పిరిట్యువల్ ట్రస్ట్) వారికి మెడికల్ సెంటర్ మరియు స్పిరిట్యువల్ మ్యూజియము నిర్మాణము నిమిత్తము లీజు మంజూరు చేయడమైనది.

ప్రభుత్వ ఉత్తర్వులు G.O.Ms.No.257 MA & UD (J2) Department dt.28.06.2017 ను కౌన్సిలు నందు రికార్డు చేయుటకున్నూ మరియు సదరు ప్రభుత్వ ఉత్తర్వులు ననుసరించి పైన తెలియజేయబడిన 498.55 చదరపు గజముల స్థలమును "Prajapita Brahma Kumaris Ishwariya Vishwa Vidyalaya" పేరున సంవత్సరమునకు అద్దె రూ.25,000/-లు చెల్లించు పద్ధతిపై 25 సంవత్సరములకు లీజు మంజూరు చేయు విషయమై ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N5-113458/2016)

78/154- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన అనేక స్థలములలో కొన్ని భవనములు శిధిలావస్థలో వున్నవి. సదరు ఆస్థులపై ఏ విధమైన ఆదాయము రాక, నిరూపయోగముగా ఉండి, స్థలములలో కొంత మేర ఆక్రమణలు జరుగు అవకాశము ఉన్నది. ప్రస్తుతము, నగరపాలక సంస్థ ఆర్థిక వనరులను పెంపొందించుకొను అవసరము ఉన్నందున, ఈ క్రింద తెలియజేయబడిన నాలుగు స్థలములందు పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ (PPP) Mode ద్వారా మరియు బిల్ట్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్ (BOT) సిస్టమ్ ననుసరించి అభివృద్ధి పరచుకొనుటకు

అనుమతి కోరటమైనది.

| Sl. No. | Location | Existing Land Position | Total Extent of site in Sq. Yds. | Total exten Value as per Registration Department Rs. |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| 1 | Labbipet, Brundavan Colony, Vijayawada, Ward No.11, Block No.23, NTS No.1242. | Municipal Quarters Building. But, it is in dilapidated condition. | 1880 @ Rs. 44,000 per Sq. yd. | 8,27,20,000 |
| 2 | Hanumanpet, Vijayawada, Ward No.8, Block No.32, NTS No.972/1. | Jandhyala Dakshinamurthy School. It is in dilapidated condition and school also shifted to another area. | 2300.19 @ Rs.38,500 per Sq. yd. | 8,85,57,315 |
| 3 | Vijayawada Municipal Corporation Guest House, Ward No.10, Block No.10, NTS No.329. | Old Guest House building existing in the middle of the Vijayawada city. | 3712 @ Rs.60,500 per Sq. yd | 22,45,76,000 |
| 4 | Kabela, Ward No.13, Block No.1, NTS No.6/1 | Vacant Site | 4453 @ Rs.22,000 per Sq. yd. | 9,79,66,000 |

పైన చూపబడిన వరుస నెం.1, 2 మరియు 4 ప్రదేశములలో Residential / Commercial Apartments నిర్మాణము చేపట్టుటకు మరియు వరుస నెం.3లో తెలియజేయబడిన మున్సిపల్ గెస్ట్ హౌస్ ప్రాంతములో Three Star Hotel నిర్మించిన యెడల సదరు ఏరియాలలో ఆహ్లాదమును పెంపొందించి నగరపాలక సంస్థకు ఆదాయ వనరులను సమకూర్చుకొనవచ్చును.

కావున, ప్రభుత్వము G.O.Ms.No.160 MA & UD Department, dt.06-04-2006 ప్రకారము పైన తెలిపిన నాలుగు ప్రదేశములలో PPP Mode and BOT System ద్వారా భవనములు నిర్మించుటకు సదరు ప్రాజెక్టును సూపర్‌వైజింగ్, మోనిటరింగ్, బిడ్ ప్రాసెస్, మేనేజ్‌మెంట్ ఆఫ్ EOI (Expression of Interest), ప్లాన్స్, ఫైనాన్స్, ప్రాజెక్ట్ మెయింటెనెన్స్ కొరకు ఈ క్రింద తెలియజేయబడిన అధికారులతో కమీటిని ఏర్పాటు చేయుటకు అనుమతి కోరటమైనది.

| | |
|---|---|
| 1) Commissioner, VMC. | Chairman |
| 2) The Chief Engineer, VMC. | Member |
| 3) The Chief City Planner, VMC. | Member |
| 4) Examiner of Accounts, VMC. | Member |
| 5) Estate Officer, VMC. | Convener & Member |
| 6) Representative of the Consultancy Organization (to be appointed). | Member |

మరియు PPP Mode పద్ధతిని అనుసరించి నిర్మాణ ప్రాజెక్టును పరిశీలించుటకుగాను, టెక్నికల్ కన్సల్టెంట్‌ను నియమించుకొనవలయును. సదరు కన్సల్టెంట్ ఈ దిగువ తెలిపిన ప్రాజెక్టు వర్క్సు పూర్తిగా పరిశీలించి కన్సల్టెన్సీ సంస్థ ప్రతి కట్టడమునకు విడివిడిగా అవసరమైయున్న ప్రాధమిక పత్రములు (సర్టిఫికేట్స్) తయారు చేసి, కమీటి నందు సమీక్ష చేసిన తదుపరి యింకనూ తయారు చేయవలసిన డాక్యుమెంట్లను, తీసుకొనవలసిన చర్యలను నిర్ణయించి కమీషనరు, విజయవాడ నగరపాలక సంస్థ వారికి అందజేయవలెను.

పైన తెలిపిన ప్రాజెక్టు ద్వారా కట్టడములు PPP Mode మరియు BOT System ద్వారా, ప్రాజెక్టును చేపట్టుటకు అనుసరించవలసిన విధి విధానములను పైన తెలియజేయబడిన కమిటీ సభ్యులతో మరియు టెక్నికల్ కన్సల్టెంట్‌తో చర్చించి, తగు చర్యలు తీసుకోవటానికి కమీషనరు, విజయవాడ నగరపాలక సంస్థ వారికి ఆథరైజేషన్ యివ్వవలసినదిగా అనుమతి కొరకు కౌన్సిలు వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవటమైనది.

(Rc.N5-121423/2017)

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

## ది.09-08-2017 బుధవారము ఉదయము గం.10.30ని.లకు జరిగిన విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములు

### సభ్యుల హాజరు

1. శ్రీ కోనేరు శ్రీధర్,
   మేయరు మరియు సభాధ్యక్షులు.
2. శ్రీ గోగుల వెంకట రమణా రావు,
   డిప్యూటీ మేయరు.
3. శ్రీమతి పిన్నమనేని శివరంజని.
4. శ్రీ బొప్పన భవకుమార్
5. శ్రీమతి దాసరి మల్లేశ్వరి
6. శ్రీమతి కంచర్ల నాగ వెంకట శేషారాణి
7. శ్రీమతి షేక్ సహేరా బాను
8. శ్రీమతి దోమకొండ జ్యోతి
9. శ్రీ జాస్తి సాంబశివరావు
10. శ్రీ మహమ్మద్ నజీర్ హుస్సేన్
11. శ్రీమతి వీరంకి కృష్ణ కుమారి
12. శ్రీమతి కొత్త రమాదేవి
13. శ్రీ చెన్నుపాటి గాంధీ
14. శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్
15. శ్రీ కావటి దామోదర రావు
16. శ్రీ మద్దా శివ శంకర్
17. శ్రీమతి చోడిశెట్టి సుజాత
18. శ్రీమతి పాల ఝాన్సీలక్ష్మి
19. శ్రీమతి వీరమాచినేని లలిత
20. శ్రీమతి కోసూరు శైలజ
21. శ్రీ పల్లెం రవికుమార్
22. శ్రీ గౌరిపర్తి వెంకట నరసింహారావు
23. శ్రీ చందన సురేష్
24. శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు.
25. శ్రీ గుండారపు హరిబాబు
26. శ్రీ షేక్ హబీబుల్లా
27. శ్రీ యేదుపాటి రామయ్య
28. శ్రీమతి బట్టిపాటి సంధ్యా రాణి
29. శ్రీమతి గుర్రం కనకదుర్గ
30. శ్రీమతి నాగోతి నాగమణి
31. శ్రీ వెణుతురుమిల్లి హరనాధ స్వామి
32. శ్రీమతి సుకాషి సరిత
33. శ్రీమతి టిప్పరమల్లి జమలపూర్ణమ్మ
34. శ్రీమతి షేక్ బీ జాన్‌బి
35. శ్రీమతి గాదె ఆదిలక్ష్మి
36. శ్రీ కొణపర్తి వెంకటేశ్వర రావు
37. శ్రీ ఉత్తమ్‌చంద్ భండారీ
38. శ్రీ షేక్ ఆసిఫ్
39. శ్రీమతి పైడిమాల సుభాషిణి
40. శ్రీ ముప్పా వెంకటేశ్వర రావు
41. శ్రీమతి కొండపల్లి అనసూయ
42. శ్రీ కాకు మల్లిఖార్జున యాదవ్
43. శ్రీ ఆత్కూరి రవికుమార్
44. శ్రీ పిన్నంరాజు త్రిమూర్తి రాజు
45. శ్రీ గండూరి మహేష్
46. శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల
47. శ్రీమతి అల్లు వెంకట జయలక్ష్మి
48. శ్రీ బుల్లా విజయ కుమార్
49. శ్రీమతి కోటిబోయిన దుర్గా భవాని
50. శ్రీమతి ఎరుబోతు శ్రావణి
51. శ్రీమతి మహ్మద్ కరీమున్నీసా
52. శ్రీమతి పిరియా జగదాంబ
53. శ్రీమతి బుగత ఉమామహేశ్వరి
54. శ్రీ నందెపు జగదీష్
55. శ్రీమతి పైడి తులసి
56. శ్రీమతి అవుతు శ్రీ శైలజ

<u>కో- ఆప్టెడ్ సభ్యులు</u> :

1. శ్రీ సిద్దెం నాగేంద్ర రెడ్డి
2. శ్రీ మహ్మద్ ఫాతుల్లా
3. శ్రీమతి కొక్కిలిగడ్డ దేవమణి
4. శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి
5. శ్రీ కోలపల్లి గణేష్

సభకు గౌరవ మేయరు శ్రీ కోనేరు శ్రీధర్ గారు అధ్యక్షత వహించినారు.

**<u>సంతాప తీర్మానము</u> :**

శ్రీ నల్లూరి వెంకటరత్నం, మాజీ కార్పొరేటర్ గారు 1981 సం. నుండి 1986 సం. వరకు నగరపాలక సంస్థకు వారి సేవలనందించి, ది.21-07-2017న పరమపదించినారు. వారి ఆత్మకు శాంతి కలగాలనీ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ ఈ కౌన్సిల్ తీర్మానించడమైనది.

| | |
|---|---|
| 1/77 | ధృవీకరించడమైనది. |
| 2/78 | ప్రశ్నలు - జవాబులు. |
| 3/79 | ఆమోదించడమైనది. |
| 4/80 | ఆమోదించడమైనది. |
| 5/81 | ఆమోదించడమైనది. |
| 6/82 | ఆమోదించడమైనది. |
| 7/83 | ఆమోదించడమైనది. |
| 8/84 | ఆమోదించడమైనది. |
| 9/85 | ఆమోదించడమైనది. |
| 10/86 | విజయవాడ నగరపాలక సంస్థ వారి యొక్క స్థలములను సబ్-స్టేషన్ నిమిత్తము ట్రాన్స్‌కో వారికి ఇచ్చుట జరుగుచున్నది. ఈ స్థలముల యొక్క ఖరీదు ట్రాన్స్‌కో వారు వి.ఎమ్.సి. వారికి చెల్లించవలసి యున్నది. కనుక, ట్రాన్స్‌కో వారు వి.ఎమ్.సి. వారికి చెల్లించవలసిన సొమ్ము (స్థలము ఖరీదు) నుండి వి.ఎమ్.సి. వారు చెల్లించవలసిన బకాయిలు సర్దుబాటు (Adjust) చేసుకొనుటకు చర్యలు తీసుకొనవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది. |
| 11/87 | ఆమోదించడమైనది. |
| 12/88 | ఆమోదించడమైనది. |
| 13/89 | ఈ అంశములో వ.నెం.5లో గల మసీదు విషయమును తొలగించుచూ ఆఫీసు వారి సూచన ఆమోదించటమైనది. |
| 14/90 | ఆఫీసు వారిని తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 15/91 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 16/92, 21/97 | ఆఫీసు వారిని తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 17/93 | టెండరు దశలో ఉన్నదని తెలియచేయడమైనది. |
| 18/94 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 19/95 | సదరు స్కూలులో ఉన్న పిల్లలను వి.యం. రంగా స్కూలునకు మార్చుటకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా ఆఫీసు వారిని కోరడమైనది. |
| 20/96, 36/112, 40/116 | ఆఫీసు వారిని తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 22/98 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 23/99 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 24/100 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 25/101 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |

| | |
|---|---|
| 26/102 | తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది.<br>ఈ అంశముపై చర్చ జరుగుచుండగా వై.యస్.ఆర్.సి.పి., సభ్యులు సభకు అంతరాయము కల్గించుచున్నందున, ఈ క్రింది సభ్యులను సభాధ్యక్షుల వారు సభ ముగియునంతవరకు సభ నుండి సస్పెండ్ చేసినారు:<br>1) శ్రీ బుల్లా విజయ కుమార్, 2) శ్రీమతి టిప్పరమల్లి జమల పూర్ణమ్మ, 3) శ్రీ పల్లెం రవి కుమార్, 4) శ్రీమతి షేక్ బీజాన్‌బి మరియు 5) శ్రీ కావటి దామోదర రావు. |
| 27/103 | తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 28/104 | తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 29/105 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 30/106 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 31/107 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 32/108 | తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 33/109 | తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 34/110 | తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 35/111 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 37/113 | తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 38/114, 41/117 | తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 39/115 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 42/118 | తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 43/119 | తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 44/120 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 45/121 | టౌను ప్లానింగు అధికారులు తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 46/122 | ట్రాఫిక్ అండ్ స్పోర్ట్సు కమిటీ వారికి బదలాయించడమైనది. |
| 47/123, 63/139 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 48/124 | తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 49/125 | ఆఫీసు వారిని తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 50/126 | ఆమోదించడమైనది. |
| 51/127 | ఆమోదించడమైనది. |
| 52/128 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 53/129 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 54/130 | ఆమోదించడమైనది. |
| 55/131 | ట్రాఫిక్ అండ్ స్పోర్ట్సు కమిటి వారికి బదలాయించడమైనది. |
| 56/132 | తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 57/133 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |

| | |
|---|---|
| 58/134 | అన్న అమృత పథకము క్రింద గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు భోజనము ఇంటి వద్దకే పంపే ఏర్పాటును రాష్ట్ర ప్రభుత్వము చేపట్టినదని తెలియచేయడమైనది. |
| 59/135 | రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉన్నందున అధికారులను తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 60/136 | ఐరన్ కన్నా ప్లాస్టిక్ ట్రీగార్డులు ఎక్కువ కాలము మన్నికతో ఉంటాయని తెలియచేయడమైనది. |
| 61/137 | రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉన్నందున అధికారులను తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 62/138 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 64/140 | కార్పోరేషనులో జరుగు ఇంజనీరింగు పనులకు థర్డ్ పార్టీ క్వాలిటి కంట్రోల్ వారి పర్యవేక్షణ ఉంటుందని, క్వాలిటి, క్వాంటిటీ విషయములో ఎటువంటి తేడాలు జరగడానికి అవకాశము లేదని తెలియచేయడమైనది. |
| 65/141 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 66/142 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 67/143 | తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 68/144 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 69/145 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 70/146 | ఆమోదించడమైనది. |
| 71/147 | ఆమోదించడమైనది. |
| 72/148 | వాయిదా వేయడమైనది. |
| 73/149 | వాయిదా వేయడమైనది. |
| 74/150 | వాయిదా వేయడమైనది. |
| 75/151 | వాయిదా వేయడమైనది. |
| 76 / 152 | సదరు అంశమును ఆమోదిస్తూ 11 మందితో శ్రీ కోనేరు శ్రీధర్ గారు ఛైర్మన్, మెంబర్లుగా శ్రీ గోగుల వెంకట రమణారావు, డిప్యూటి మేయరు గారు, శ్రీ గుండారపు హరిబాబు, ఫ్లోరు లీడరు గారు, శ్రీ ముప్పా వెంకటేశ్వరరావు, స్థానిక కార్పోరేటరు గారు, శ్రీ చెన్నుపాటి గాంధీ, కార్పోరేటరు గారు, శ్రీ ఉమ్మడి వెంకటేశ్వరరావు, కార్పోరేటరు గారు, శ్రీ కాకు మల్లిఖార్జున యాదవ్, కార్పోరేటరు గారు, శ్రీ డి. చంద్రశేఖర్, అదనపు కమీషనర్ (జనరల్) గారు, శ్రీ పి. ఆదిశేషు, సూపరింటెండింగ్ ఇంజనీరు గారు, శ్రీ ఇ. అశోక్ మౌర్య, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్సు గారు, శ్రీ సి.హెచ్.కృష్ణమూర్తి, ఎస్టేటు ఆఫీసరు, మెంబరు మరియు కన్వీనరు గార్లతో తుమ్మలపల్లి కళాక్షేత్రానికి నిర్వహణా కమిటీని ఏర్పాటు చేయడమైనది. |

| | |
|---|---|
| 77 / 153 | ఆమోదించడమైనది.<br>పై తీర్మానమునందు శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, వై.యస్.ఆర్.సి.పి., ఫ్లోర్ లీడర్ గారు తమ అసమ్మతిని "డిసెంట్ నోట్" ద్వారా ఈ క్రింది విధముగా తెలియపర్చినారు:<br>"ప్రభుత్వము వారు GO.Ms. No.257, MA & UD (J2) Department, dt.28-06-2017 ద్వారా విజయవాడ నగరం నందు సత్యన్నారాయణపురం 8వ వార్డు బ్లాకు నెం.45 తాడంకి వారి వీధి, NTS No.28, 29లలో 498.55 చదరపు గజముల లీజు అద్దె సంవత్సరమునకు రూ.25,000/-లు చొప్పున 25 సంవత్సరముల కాలమునకు అద్దె విషయమును పునఃపరిశీలన చేయవలసినది. ఎందుకనగా రూ.3 కోట్లు విలువ చేసేటటువంటి నగరపాలక సంస్థ ఆస్తి అయినందున మరియు 25 సంవత్సరములు లీజు ఇచ్చే నేపధ్యంలో వేకెంట్ ల్యాండ్ ట్యాక్స్ 50% చొప్పునైనా రూ.1,50,000/-లు సంవత్సరానికి ఇచ్చే విధముగా రాష్ట్ర ప్రభుత్వము నిర్ణయము తీసుకొనవలసినదిగా కోరినారు." |
| 78 / 154 | వాయిదా వేయడమైనది. |

**గౌరవ మేయర్ గారి ప్రకటనతో సాయంత్రం గం.5.30 ని.లకు సమావేశము ముగిసినది.**

సం./- కోనేరు శ్రీధర్,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

// నకలు //

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.